JAYABHERIDAILY.COM
తెలుగు దినపత్రిక
ప్రభాత
# జయభేరి
ఎడిటర్ మోతె రఘు తిరుపతి రెడ్డి
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
మేడ్చల్ - మల్కాజిగిరి । గురువారం 13-11-2025
Medchal - Malkajgiri । Thursday 13-11-2025
jayabherinews
సంపుటి : 02 । సంచిక : 167 । పేజీలు : 8 । వెల : 5
Vol. 02 । Issue 167 । Pages : 8 । ₹: 5

విలేకర్లు కావలెను
మీకు జర్నలిజంలో ఆసక్తి ఉందా?
సమస్యల్ని ప్రశ్నించేందుకు సరైన అస్త్రం కోసం ఎదురు చూస్తున్నారా?
మీకు అవకాశం కల్పించేందుకు మేము సిద్ధంగా ఉన్నాం..!
ప్రభుత్వానికి ప్రజలకి మధ్య వారధిగా ఉంటూ..
డిజిటల్ మీడియా రంగంలో సరికొత్త హంగులతో మీ అరచేతిలో...
"జయభేరి" తెలుగు దినపత్రిక.. నీకో చక్కని వేదికగా నిలుస్తుంది...
9391 544 889
call me
jayabheripaper@gmail.com






# ఢిల్లీ ఎర్రకోట వద్ద పేలుడు

## సీసీటీవీ దృశ్యాల విడుదల

- జయభేరి, న్యూఢిల్లీ, నవంబర్ 12 :

దేశ రాజధాని ఢిల్లీలోని ఎర్రకోట సమీపంలో సోమవారం జరిగిన కారు బాంబు పేలుడు ఘటన తీవ్ర కలకలం రేపింది. ఈ ఘటనలో ఇప్పటివరకు 12 మంది మృతిచెందగా, దీనికి సంబంధించిన సీసీటీవీ ఫుటేజ్ బుధవారం వెలుగులోకి వచ్చింది. మరోవైపు ఈ ఉగ్రదాడిపై జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) విచారణ ప్రారంభించింది. 15 సెకన్ల నిడివి ఉన్న ఈ వీడియో క్లిప్‌లో ఎర్రకోట మెట్రో స్టేషన్ సమీపంలోని ప్రాంతం వాహనాలతో రద్దీగా ఉంది. నెమ్మదిగా కదులుతున్న వాహనాల మధ్య ఉన్న ఓ హ్యుందాయ్ ఐ20 కారులో ఒక్కసారిగా భారీ పేలుడు సంభవించి, పెద్ద అగ్నిగోళం ఎగిసిపడిన దృశ్యాలు నమోదయ్యాయి. సోమవారం సాయంత్రం 6:50 గంటలకు ఈ పేలుడు జరిగిందని, దీని ధాటికి పలు వాహనాలు దగ్ధమయ్యాయని సీసీటీవీ కంట్రోల్ రూమ్ అధికారులు తెలిపారు. ఈ దాడి వెనుక జైష్ఏమహ్మద్, అన్సార్ ఘజ్వత్‌ఉల్‌హింద్ ఉగ్రవాద సంస్థలతో సంబంధం ఉన్న "వైట్ కాలర్" ముఠా హస్తం ఉన్నట్టు అధికారులు అనుమానిస్తున్నారు. పేలుడుకు కొన్ని గంటల ముందే ఈ ముఠాకు చెందిన ముగ్గురు డాక్టర్లు సహా ఎనిమిది మందిని అరెస్ట్ చేసి, వారి నుంచి 2,900 కిలోల పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు. అరెస్టయిన వారిలో ఫరీదాబాద్‌లోని అల్ ఫలా యూనివర్సిటీకి చెందిన డాక్టర్ ముజమ్మిల్ గనై, డాక్టర్ షాహీన్ సయీద్ ఉన్నారు. ఈ యూనివర్సిటీ నుంచే 360 కిలోల అమోనియం నైట్రేట్‌ను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఎర్రకోట వద్ద పేలిపోయిన కారును ...మిగతాది 2 లో

# నిర్మలా సీతారామన్ సంతకం ఫోర్జరీ చేసి నకిలీ అరెస్ట్ వారెంట్

- **రూ.99 లక్షలు కొట్టేసిన కేటుగాడు**

జయభేరి, ముంబై, నవంబర్ 12 :

సైబర్ నేరస్థులు రోజురోజుకూ తెలివిమీరిపోతున్నారు. సరికొత్త ఎత్తులతో ఉన్నత విద్యావంతులనూ మోసం చేస్తున్నారు. డిజిటల్ అరెస్ట్ నేరాలపై ప్రజల్లో అవగాహన పెరగడంతో మరో కొత్త వ్యూహంతో మోసాలకు పాల్పడుతున్నారు. తాజాగా పుణేకు చెందిన ఓ వృద్ధురాలిని డిజిటల్ అరెస్టు పేరుతో బెదిరించి రూ.99 లక్షలు కాజేశారు. ఇందుకోసం కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ సంతకాన్ని ఫోర్జరీ చేసి ఓ అరెస్ట్ వారెంట్ ను సృష్టించారు. దీంతో ఉన్నతవిద్యావంతురాలు, ఎల్ఐసీ మాజీ ఉన్నతాధికారి అయిన ఆ వృద్ధురాలు నమ్మి మోసపోయారు. పుణే పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పూణేకు చెందిన 62 ఏళ్ల మహిళ ఎల్ఐసీలో ఉన్నతోద్యోగం చేసి పదవీ విరమణ చేశారు.


5 లో


7 లో

# దేవాలయాలు సమాచారం ఇవ్వాల్సిందే..

# ఎగ్జిట్ ఫలితాలతోనే బిహార్‌లో కాంగ్రెస్‌కు షాక్


- **పార్టీకి రాజీనామా చేసిన షకీల్ అహ్మద్**



జయభేరి, న్యూఢిల్లీ, నవంబర్ 12 :

బిహార్‌లో ఓటింగ్ ముగియగానే ఆ పార్టీకి పెద్ద షాక్ ఇస్తూ ఆ రాష్ట్రానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు షకీల్ అహ్మద్ తన రాజీనామాను ప్రకటించారు. అహ్మద్ యుపిఎ ప్రభుత్వంలో హోంశాఖ సహాయ మంత్రిగా పనిచేశారు. ఆయన తన రాజీనామాను కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేకు పంపారుషకీల్ అహ్మద్ తన లేఖలో, "నేను భవిష్యత్తులో ఎన్నికల్లో పోటీ చేయనని పార్టీకి తెలియజేస్తూ ఏప్రిల్ 16, 2023 నాటి నా లేఖను గుర్తుచేసుకోండి. ఇటీవల, నా ముగ్గురు కుమారులు కెనడాలో నివసిస్తున్నారని, వారిలో ఎవరికీ రాజకీయాల్లో చేరడానికి ఆసక్తి లేదని, కాబట్టి వారు కూడా ఎన్నికల్లో పోటీ చేయరని ప్రకటించాను. అయితే, ...మిగతాది 2 లో

# నెలలో 13 కోట్లు తగ్గిన ఎకరం



- **రాయదుర్గ్‌లో ఎకరం భూమికి 164 కోట్లు.. ఇదే ప్రాంతంలో గత నెలలో 177 కోట్లు**
- **టీజీఐఐసీ నిర్వహిస్తున్న భూముల వేలంపై పలు అనుమానాలు**
- **నెల రోజుల్లోనే ఇంత వ్యత్యాసం రావడం రియల్‌ఎస్టేట్ వర్గాలను ఆందోళన**
- **నగరంలో భూముల విలువ పడిపోవడంలేదని చెప్తున్న టీజీఐఐసీ అధికారులు**

జయభేరి, హైదరాబాద్, నవంబర్ 12 :

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటినుంచి రియల్‌ఎస్టేట్ రంగం నేలచూపులు చూస్తున్న నేపథ్యంలో టీజీఐఐసీ నిర్వహిస్తున్న భూముల వేలంపై పలు అనుమానాలు ...మిగతాది 5 లో



# ఇదేనా బంగారు తెలంగాణ?


- **బీఆర్ఎస్ ను తిట్టి తిట్టి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఏం చేస్తోంది?**
- **ఎస్ఎల్ బీసీ, నక్కలగండి, డిండి ప్రాజెక్ట్ లు ఎప్పుడు పూర్తి చేస్తారు?**
- **సుంకిశాల ప్రమాదంపై కాంట్రాక్ట్ సంస్థపై ఎందుకు చర్యలు తీసుకోలేదు?**
- **మేఘాతో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులది ఫెవికాల్ బంధం ఏంటీ?**
- **రెండు ప్రభుత్వాల పాలనలో మార్పు లేదు: కవిత**

జయభేరి, నల్గొండ, నవంబర్ 12 :

గత బీఆర్ఎస్ ప్రభుత్వం, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాల పాలనలో రాష్ట్రంలోని సమస్యలు ఎక్కడివక్కడే ఉన్నాయని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తీవ్రంగా విమర్శించారు. రెండు ప్రభుత్వాల హయాంలోనూ ప్రజల కష్టాలు తీరలేదని, ఇదేనా బంగారు తెలంగాణ అని ఆమె ప్రశ్నించారు. బుధవారం నల్గొండలో పర్యటించిన ఆమె, జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆస్పత్రిని సందర్శించి అనంతరం మీడియాతో మాట్లాడారు. నల్గొండ జిల్లాకు గత 12 ఏళ్లుగా కృష్ణా జలాలు పూర్తి స్థాయిలో అందాయో లేదో ఆలోచించుకోవాలని కవిత అన్నారు. సుంకిశాల రిటైనింగ్ వాల్ కూలిపోతే కాంట్రాక్టర్‌ను ఒక్క మాట కూడా అనలేని దుస్థితి నెలకొందని విమర్శించారు. ప్రాజెక్టుల వద్దకు తాము వెళ్తే నిర్వాసితులు కన్నీళ్లు పెట్టుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నల్గొండ ప్రభుత్వ ఆస్పత్రిలోని మెటర్నిటీ వార్డులో కనీస వసతులు లేవని, ఐసీయూలో ఒకే బెడ్‌పై ఇద్దరు రోగులను ఉంచి చికిత్స అందిస్తున్నారని తెలిపారు. గర్భిణులకు ప్రసవ సమయంలో ...మిగతాది 5 లో

# 2029 నాటికి పేదలందరికీ సొంతింటి కలను సాకారం

- **రాష్ట్రవ్యాప్తంగా 3 లక్షలకు పైగా ఇళ్ల నిర్మాణం పూర్తి**
- **కూడు, గూడు, గుడ్డ నినాదంతోనే టీడీపీ పుట్టింది**
- **"ప్రతి ఇంటి నుంచి ఒక పారిశ్రామికవేత్త తయారు కావాలి**
- **ప్రతి ఒక్కరికీ సొంతిల్లు నిర్మించి ఇవ్వడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం**



జయభేరి, కడప, నవంబర్ 12 :

రాష్ట్రంలో 2029 నాటికి ఇల్లు లేని నిరుపేద అనేవారే ఉండకూడదని, ప్రతి ఒక్కరికీ సొంతిల్లు నిర్మించి ఇవ్వడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ఇల్లు అంటే కేవలం నాలుగు గోడలు కాదని, అదొక గౌరవం, భద్రత, భవిష్యత్తుకు చిరునామా అని ఆయన అభివర్ణించారు. అన్నమయ్య జిల్లా రాయచోటిలో బుధవారం జరిగిన ప్రజావేదిక సభలో ఆయన ప్రసంగించారు. రాష్ట్రవ్యాప్తంగా 3 లక్షలకు పైగా ఇళ్ల నిర్మాణం పూర్తి చేసుకున్న లబ్ధిదారులతో గృహప్రవేశాలు చేయించిన అనంతరం ఏర్పాటు చేసిన ఈ సభలో ఆయన కీలక ప్రకటనలు చేశారు. ఐదేళ్ల పాలనలో గృహ నిర్మాణ రంగాన్ని కుక్కలు చింపిన విస్తరిలా తయారు చేశారని చంద్రబాబు తీవ్రస్థాయిలో విమర్శించారు. పేదలకు ఇళ్లు కట్టిస్తామని చెప్పి మాట నిలబెట్టుకోలేకపోగా, కనీసం మౌలిక సదుపాయాలు ...మిగతాది 2 లో

# దిగంబర కామ్లే దొరికాడోచ్

...మిగతాది 2 లో

మొదటిపేజీ తరువాయి

## ఢిల్లీ ఎర్రకోట వద్ద పేలుడు

నడుపుతున్న డాక్టర్ ఉమర్ నబీకి కూడా ఇదే యూనివర్సిటీతో సంబంధాలున్నాయి. ఈ పేలుడులో ఉమర్ నబీ మరణించి ఉంటాడని భావిస్తున్నారు. దాడికి ముందు గనై, ఉమర్ కలిసి ఎర్రకోట ప్రాంతంలో రెక్కీ నిర్వహించినట్టు సమాచారం. వీరు దీపావళి నాడు దాడులకు ప్లాన్ చేసి విఫలమైనట్టు తెలుస్తోంది. ఐ20 కారులో అమోనియం నైట్రేట్, ఫ్యూయల్ ఆయిల్ మిశ్రమంతో కూడిన శక్తిమంతమైన పేలుడు పదార్థాన్ని నింపినట్టు అధికారులు భావిస్తున్నారు. డిటోనేటర్‌ను మాన్యువల్‌గా యాక్టివేట్ చేసినట్టు ఆధారాలు లభించడంతో ఇది ఆత్మాహుతి దాడి అయి ఉండవచ్చని అనుమానిస్తున్నారు. ఘటనా స్థలంలో అమోనియం నైట్రేట్ కంటే శక్తివంతమైన హైగ్రేడ్ పేలుడు పదార్థాల నమూనాలను కూడా సేకరించారుఘటన నేపథ్యంలో ఢిల్లీ పోలీసులు నగరంలో హై అలర్ట్ ప్రకటించారు. పారామిలటరీ బలగాలతో కలిసి విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. నగరం అన్ని ప్రవేశ, నిష్క్రమణ మార్గాల వద్ద భద్రతను కట్టుదిట్టం చేసి, వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నారు.

## ఎగ్జిట్ ఫలితాలతోనే బిహార్‌లో కాంగ్రెస్‌కు షాక్

నా జీవితాంతం కాంగ్రెస్ పార్టీలోనే ఉంటాను. కానీ, మిస్టర్ ప్రెసిడెంట్, ఇది ఇకపై సాధ్యం కాదని అనిపిస్తుంది."కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేయాలని నేను బరువెక్కిన హృదయంతో నిర్ణయించుకున్నాను" అని ఆయన రాశారు. "పార్టీని వీడటం అంటే నేను వేరే ఏ పార్టీలో చేరుతున్నానని కాదు. నాకు వేరే ఏ పార్టీలో చేరే ఉద్దేశం లేదు. నా పూర్వీకుల మాదిరిగానే, నాకు కాంగ్రెస్ పార్టీ విధానాలు, సిద్ధాంతలపై అచంచలమైన నమ్మకం ఉంది. నేను నా జీవితాంతం కాంగ్రెస్ పార్టీ విధానాలు, సూత్రాలకు శ్రేయోభిలాషిగా, మద్దతుదారుగా ఉంటాను. నా చివరి ఓటు కాంగ్రెస్‌కు అనుకూలంగా ఉంటుంది."అహ్మద్ ఇలా రాశారు, "మీ సమాచారం కోసం, నా తాత దివంగత అహ్మద్ గఫూర్ 1937లో కాంగ్రెస్ ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. 1948లో ఆయన మరణించిన తర్వాత, నా తండ్రి షకూర్ అహ్మద్ 19521977 మధ్య ఐదుసార్లు కాంగ్రెస్ ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు, వివిధ పదవులు నిర్వహించారు. 1981లో నా తండ్రి మరణించిన తర్వాత, నేను 1985 నుంచి ఐదుసార్లు కాంగ్రెస్ ఎమ్మెల్యేగా, ఎంపీగా ఎన్నికయ్యాను."నేను ఇప్పటికే పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేయాలని నిర్ణయించుకున్నాను, కానీ ఓటింగ్ ముగిసిన తర్వాత ఈరోజే దానిని ప్రకటిస్తున్నాను, ఎందుకంటే ఓటింగ్‌కు ముందు ఎటువంటి తప్పుడు సందేశం వెళ్లకూడదని, నా కారణంగా పార్టీ ఐదు ఓట్లను కూడా కోల్పోకూడదని నేను కోరుకుంటున్నాను అని అహ్మద్ రాశారు.అనారోగ్యం కారణంగా, నేను ప్రచారం చేయలేకపోయాను, కానీ ఈసారి కాంగ్రెస్ సీట్లు పెరుగుతాయని, మా సంకీర్ణం బలమైన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని నేను ఆశిస్తున్నాను. చివరగా, పార్టీలో ప్రస్తుతం ఉన్న కొంతమంది వ్యక్తులతో నాకు విభేదాలు ఉండవచ్చు, కానీ పార్టీ విధానాలు,సూత్రాలపై నాకు అచంచల విశ్వాసం ఉందని నేను పునరుద్ఘాటించాలనుకుంటున్నాను. దయచేసి ఈ లేఖను భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి నా రాజీనామాగా పరిగణించండి" అని ఆయన రాశారు.

## 2029 నాటికి పేదలందరికీ సొంతింటి కలను సాకారం

కూడా కల్పించలేదని ఆరోపించారు. "తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం వరకు దేశంలో ఏ ప్రభుత్వం కూడా పేదలకు పక్కా ఇళ్లు కట్టించలేదు. గుడిసెలు గాలొస్తే కొట్టుకుపోయేవి. కానీ పేదవాడికి పక్కా ఇల్లు ఉండాలని ఆలోచించిన మహానుభావుడు ఎన్టీఆర్. కూడు, గూడు, గుడ్డ నినాదంతోనే టీడీపీ పుట్టింది. మేం 201419 మధ్య 8 లక్షల ఇళ్లు కట్టిస్తే, గత ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 4.73 లక్షల ఇళ్లను రద్దు చేసింది. సొంతంగా ఇల్లు కట్టుకున్న 2.73 లక్షల మందికి ఇవ్వాల్సిన రూ.900 కోట్లు ఎగ్గొట్టారు. ఆ బకాయిలను మా ప్రభుత్వం చెల్లిస్తుంది" అని హామీ ఇచ్చారు. పట్టణాల్లో 2 సెంట్లు, గ్రామాల్లో 3 సెంట్లు తాము ఇస్తే, గత పాలకులు పట్టణాల్లో సెంటు, గ్రామాల్లో సెంటున్నర స్థలం ఇచ్చి చేతులు దులుపుకున్నారని, అవి కూడా ఊరికి దూరంగా కొండలు, గుట్టల్లో ఇచ్చి చదును పేరుతో కోట్లు దోచుకున్నారని ధ్వజమెత్తారు. పేదలకు ఉచితంగా ఇవ్వాల్సిన ఇసుకను కూడా పందికొక్కుల్లా తిన్నారని తీవ్ర వ్యాఖ్యలు చేశారు.ప్రజలు ఉద్యోగాలు చేసే స్థాయి నుంచి ఉద్యోగాలిచ్చే స్థాయికి ఎదగాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు. "ప్రతి ఇంటి నుంచి ఒక పారిశ్రామికవేత్త తయారు కావాలి. నిన్న కనిగిరిలో ఎంఎస్ఎంఈ పార్కులు ప్రారంభించాం. ప్రతి నియోజకవర్గంలోనూ వీటిని ఏర్పాటు చేసి మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దుతాం. రాష్ట్రంలో డ్వాక్రా మహిళలు రూ.50 వేల కోట్లు రుణాలు తీసుకుని బాధ్యతగా చెల్లిస్తున్నారు. దేశంలోనే ఆదర్శంగా నిలుస్తున్నారు. వారికి అన్ని విధాలా శిక్షణ ఇప్పించి వ్యాపారవేత్తలుగా మారుస్తాం" అని భరోసా ఇచ్చారు.గృహ నిర్మాణ లబ్ధిదారులకు చంద్రబాబు పలు వరాలు ప్రకటించారు. కేంద్ర ప్రభుత్వం పట్టణాల్లో రూ.2.5 లక్షలు, గ్రామాల్లో రూ.2 లక్షలు ఇస్తుండగా, రాష్ట్ర ప్రభుత్వం తరఫున బీసీ, ఎస్సీలకు రూ.50 వేలు, ఎస్టీలకు రూ.75 వేలు అదనంగా ఇస్తున్నామని గుర్తుచేశారు. ఇకపై బీసీలు, ఎస్సీలతో సమానంగా ముస్లిం మైనారిటీలకు కూడా గృహ నిర్మాణానికి రూ.50 వేలు అదనంగా అందిస్తామని ప్రకటించారు. దీనివల్ల ఆర్థిక స్థోమత లేక ఇళ్ల నిర్మాణాలు నిలిపివేసిన దాదాపు 6 లక్షల కుటుంబాలకు లబ్ధి చేకూరుతుందని, ప్రభుత్వానికి రూ.3,220 కోట్ల భారం పడుతుందని వివరించారు. భవిష్యత్తులో నిర్మించే ఇళ్లను ఆధునిక సౌకర్యాలతో అందిస్తామని చంద్రబాబు తెలిపారు. "ప్రతి ఇంటికీ సోలార్ విద్యుత్ ఏర్పాటు చేస్తాం. ఎస్సీ, ఎస్టీలకు ఉచితంగా, బీసీలకు సబ్సిడీపై సోలార్ ప్యానెళ్లు అందిస్తాం. దీనివల్ల విద్యుత్ వినియోగదారులే ఉత్పత్తిదారులుగా మారతారు. ప్రతి ఇంటికీ ఇంటర్నెట్ సౌకర్యం కల్పిస్తాం. నా తల్లి పడ్డ కష్టాలు చూసే దీపం పథకం పెట్టాను. ఇప్పుడు 'దీపం 2.0' కింద ఏటా మూడు సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నాం" అని పేర్కొన్నారు. జల్ జీవన్ మిషన్ ద్వారా ప్రతి ఇంటికీ కుళాయి నీరు అందిస్తామని, పులివెందులతో సహా రాష్ట్రంలోని ప్రతి ఇంటికీ తాగునీరు ఇచ్చే బాధ్యత తమదని స్పష్టం చేశారు. ఉగాది నాటికి మరో 5.9 లక్షల గృహప్రవేశాలు చేయిస్తామని, ఇల్లు లేని అర్హులందరినీ గుర్తించి స్థలాలు కేటాయిస్తామని తెలిపారు. ఉమ్మడి కుటుంబాలను ప్రోత్సహిస్తామని, పట్టణాల్లో అపార్ట్‌మెంట్లు నిర్మించి ఇస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మంత్రులు, ఎమ్మెల్యేలు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

**ఉగాది నాటికి ఇళ్లు పూర్తి**

ఏపీ ప్రభుత్వం మరో ప్రతిష్టాత్మక కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. రాష్ట్ర వ్యాప్తంగా 3 లక్షల ఇళ్ల గృహప్రవేశాలను సీఎం చంద్రబాబు ప్రారంభించారు. అన్నమయ్య జిల్లాలోని చిన్నమండెం మండల దేవగుడిపల్లిల్లో జరిగిన కార్యక్రమంలో సీఎం చంద్రబాబు పాల్గొని గృహప్రవేశాలకు శ్రీకారం చుట్టారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇతర ప్రాంతాల్లో ఇళ్ల గృహప్రవేశాల కార్యక్రమాన్ని వర్చువల్‌గా చంద్రబాబు ప్రారంభించారు. రాయచోటి నియోజకవర్గానికి రెండోసారి వచ్చా, వీరి అభిమానం చూస్తే చాలా సంతోషంగా ఉందన్నారు. 2029 నాటికి రాష్ట్రంలో ప్రతి పేదవాడికి సెంథిల్లు ఉండాలనేది కూటమి ప్రభుత్వ బాధ్యత అన్నారు. దేవగుడిపల్లిల్లో జరిగిన కార్యక్రమంలో పలువురు లబ్ధిదారులకు సీఎం చంద్రబాబు ఇంటి పత్రాలు అందజేశారు. ఇళ్లు అంటే కేవలం నాలుగు గోడలు కాదు, ఆ కుటుంబానికి గౌరవం అన్నారు. ఇల్లు అంటే సంతోషానికి చిరునామా, భవిష్యత్తు. మీ ఇంటి అడ్రస్ అని అడిగితే కొందరికి నామోషిగా ఉంటుంది. 2029 నాటికి ఏపీలో ప్రతి పేదవాడికి సొంతిల్లు వచ్చేలా చూస్తాం. పేదవాడికి పక్కా ఇల్లు అనేది 1984లో స్వర్గీయ ఎన్టీఆర్ ప్రారంభించారు. చంద్రబాబు ప్రభుత్వమే దేశంలో తొలిసారిగా పేదలకు పక్కా ఇల్లు నిర్మించలేదు. కేవలం గుడిసెలు వేసేవాళ్లు. ఆ గుడిసెలు గాలికి కొట్టుకుపోయేవి. నా పేదవాళ్లు పక్కా ఇంట్లో ఉండాలని ఈ పథకానికి ఎన్టీఆర్ ప్లాన్ చేశారు. కూడు, గూడు, గుడ్డ అనే నినాదంతో పుట్టిన పార్టీ తెలుగుదేశం. మీరు డబ్బులు సంపాదించుకుంటే తరువాత మరో సొంతిల్లు కట్టుకోండి. నేను నాలుగోసారి సీఎంగా చేస్తున్నాను. పరిపాలన నాకు కొత్తకాదు. కానీ రాష్ట్రాన్ని దారుణ స్థితికి తీసుకొచ్చారు. అప్పు ఇచ్చే పరిస్థితి లేకుండా నాశనం చేశారు. కేంద్రం ఇచ్చిన పథకాలతో స్కీములు రూపకల్పన చేస్తారు. కానీ కేంద్రం ఇంద్రం ఇచ్చిన డబ్బులు తీసుకోకపోతే పేదలు నష్టపోతారు. మనే గ్రాలో నూటికి 90 శాతం కేంద్రం ఇస్తుంటే, రాష్ట్రం 10 శాతం ఇస్తుంది. రాష్ట్రం తన ఖర్చు చేయకపోతే కేంద్రం నిధులు వెనక్కి వెళ్తాయి.డ్రిప్ ఇరిగేషన్ పై చొరవ చూపించి సబ్సిడీ ఇవ్వడంతో రాయలసీమలో నేడు చాలాచోట్ల దీని ద్వారా సాగు చేస్తున్నారు. డబ్బులు లేకపోయినా, ఇబ్బందులున్నా ఒకేరోజు పేదల 3 లక్షల 192 ఇళ్లు గృహప్రవేశం చేశాం.

# దిగంబర కామ్లే దొరికాడోచ్

- ఎట్టకేలకు పోలీసులకు చిక్కిన ఫోక్సో నిందితుడు
- కారులో నుంచి దిగమన్న దిగకుండా పోలీసులతో వాగ్వివాదం
- మూడో కంటికి తెలియకుండా ఆ కారు నుంచి పోలీస్ కారులోకి తీసుకెళ్లడం
- సొంత కారులో అడ్డంగా దొరికిపోయిన దిగంబర్
- తానే లుంగి పోవడానికి వచ్చాడట ఆయన తరఫు లాయర్ల వాదన
- పోలీసులపై కూడా కేసులు పెడతారట

జయభేరి, హైదరాబాద్ :





గత కొంతకాలంగా మైనర్ బాలికపై అఘాయిత్యం చేశాడన్న ఆరోపణతో ఫోక్సు కేసులో ఎఫ్ఐఆర్ కాబడిన నిందితుడు దిగంబర కాంబ్లే పోలీసులకు దొరకకుండా తిరుగుతున్నాడు. తాజాగా నిర్మల్ తన కారులో వెళుతుండగా పోలీసులు చాకచక్యంగా పట్టుకొని తమ జీవుల్లోకి మూడో కంటికి తెలియకుండా ఎక్కించుకున్నారు.. అక్కడ చూస్తున్న జనానికి ఏ టెర్రరిస్టునో తీవ్రవాదిలో పట్టుకున్నారా పోలీసులు అన్న విధంగా వాతావరణం మారిపోయింది. నిజానికి అంబేద్కరిస్టుగా బుద్ధిష్టుగా సమాజంలో మంచి పేరు తెచ్చుకున్న దిగంబర్ కామ్లే తన రాక్షసత్వానికి భౌతిక రూపానికి అంతర్ముఖానికి సంబంధాలను తెలియజేసేలా జరిగిన ఉదంతం సర్వత్ర సమాజంలో చేర్చాంశ



నియమైంది. ఈ నేపథ్యంలో జీరో ఫోర్ ఎఫ్ ఐ ఆర్ ను కూడా పోలీసులు బాలిక దగ్గర నుంచి వాంగ్మూలం తీసుకొని నమోదు చేశారు. ఇక గత మూడు నెలల నుంచి పోలీసులకు దొరకకుండా బెయిల్ కోసం ప్రయత్నిస్తూనే తాజాగా నిర్మల్ లో పోలీసులకు అడ్డంగా దొరికిపోయాడు దిగంబర్ కామ్లే... పైగా తన లాయర్లను పెట్టుకొని కోర్టుకు లొంగిపోతా అంటూ వచ్చాడని అలా వచ్చిన వారిని పోలీసులు అరెస్టు చేయడం ఎంత వరకు సమంజసం అని తమవైపు లాయర్ల వాదన అని వినిపిస్తోంది. ఇక ఇదే విషయంపై తాజాగా ఒక మైనర్ బాలికపై అఘాయిత్యానికి పాల్పడిన వాడికి మానవత్వం ఉన్న ఏ ఒక్క లాయర్ సపోర్టు చేయకూడదని వాదన బలంగా సమాజంలో వినిపిస్తుంది.. ఇదే కనుక జరిగితే లాయర్ రితికే కళంకం తెచ్చే విధంగా దోసి నిర్దోషిగా కోర్టులో ఎంచబడితే అంతకు మించిన దౌర్భాగ్యం ఉండదని పలువురు సామాజిక ఉద్యమకారులు మండిపడుతున్నారు. ఇక ఇదే విషయంపై బాలిక తండ్రి భాస్కర్ కొంతకాలంగా పోలీసుల పై ఒత్తిడి తెస్తూ తన కన్న బిడ్డ మనోవేదనను చూస్తూ ఊరుకోలేక నలిగి వేదనపడిన ఆ హృదయం నిందితుడికి చట్ట ప్రకారంగా శిక్ష పడాలని కటోర కృషిని జరిపిస్తున్నాడు. ఈ నేపథ్యంలో భాస్కర్ బాధిత బాలిక తండ్రి అయిన పోలీసులు అరెస్టు చేసిన విషయాన్ని మీడియా దృష్టికి తీసుకువచ్చారు. ఈ నేపథ్యంలో పోలీసులు అరెస్టు చేసిన విధానం చూస్తే నిందితుడు దిగంబర కాంబ్లే తానే కారణం నడుపుకుంటూ వస్తున్న ఓ చౌరస్తాలో పోలీసులు మాటు వేసి కారును పట్టుకున్న ఆ క్షణం తానే డ్రైవర్గా ఉన్న కనీసం పోలీసులు మాట్లాడుతున్నప్పుడు కారు అద్దాన్ని కూడా దించకుండా పోలీసులతో కాసేపు వాగ్వివాదం పెట్టుకున్నట్టు వీడియోలో స్పష్టంగా కనిపిస్తోంది.. ఈ ఉదంతం జరుగుతున్న నడి బజార్లో వచ్చే పోయే వారికి ఏదో తీవ్రవాదిని టెర్రరిస్టును పట్టుకున్నారా అన్న కోణంలో ప్రజలు బెదురుతూ అక్కడ జరిగిన సంఘటనను చూస్తూ నిలబడిపోయారు. అంతేకాకుండా దాదాపు మూడు నాలుగు నిమిషాలు కారులోనే కూర్చుని పోలీసులతో వాగ్వివాదం చేస్తూ ఎట్టకేలకు కారు దిగగానే వెంటనే పోలీసు జీబు ఎక్కియడం అక్కడ చూస్తున్న వారికి ఎవరికీ ఏం జరుగుతుందో ఎవరిని పట్టుకు వెళ్లారో అర్థం కాకుండా మారిపోయింది. చట్టం దోషులకు కచ్చితంగా శిక్ష పడుతుందని నమ్మకాన్ని కలిగించిన పోలీసులకు కృతజ్ఞతలు చెప్పుకోవాల్సిందే. ఎందుకంటే చట్టం ముందు ఎవరైనా సమానమే అంటూ చదువుకున్నాం కానీ ఆ దిశగా పనులు జరగట్లేదని భావన సమాజంలో పోలీసులపై ఒకలాంటి అభిప్రాయం ఉండడం గమనిస్తూనే ఉన్నాం.. కానీ జీరో ఎఫ్ ఐ ఆర్ ఫోక్స్ కేసులో కాబడిన నిందితుడు దిగంబర కాంబ్లే పోలీసులకు దొరికిపోయాడు. చట్టం మరి అతనికి వాదోపవాదాలు విని సాక్షాధారాలు పరిశీలించి దోషిగా నిర్ధారిస్తుందా నిర్దోషిగా విడుదల చేస్తుందా న్యాయస్థానానికి ఆ విషయాన్ని వదిలేయాలి.. ఎందుకంటే చట్టం కళ్ళు కప్పే లాయర్లు కూడా మన సమాజంలో లేకపోలేదు. అలాంటి లాయర్ల అతి తెలివికి కోర్టులను తప్పుదోవ పట్టించే అవకాశం లేకపోలేదు.. కానీ పోలీసులు బాధిత మైనర్ బాలిక వాంగ్మూలాన్ని తీసుకోవడం జరిగిన ఉదంతాన్ని జీరో ఎఫ్ ఐ ఆర్ లు పొందుపరచడం ఫోక్సో కేసును ఎఫ్ఐఆర్ ను చేయడం పోలీసు వ్యవస్థకు సలాం కొట్టాల్సిందే... చివరకు పోలీసులు పట్టుకున్న దిగంబర్ను కోర్టులో ప్రవేశపెట్టి ఎలాంటి తీర్పునిస్తారో వేచి చూడాల్సిందే...

# నేను అనే అహంభావాన్ని విడనాడాలి

- నేను అనుకునే వారు.. ఈ సత్యం చదువుకోండి.. మీ జీవితమే మారిపోతుంది..!
- నేను అనే పదాన్ని శ్రీకృష్ణుడు ఎలా వివరించాడు.. నన్ను.. తాను అంటే ఎవరు.. భయం.. క్రోధం అంటే ఏమిటి.. ఆత్మన్... అనే మాటకి అర్థం ఏమిటి. .. నేను అంటే ఎవరు..
- శ్రీకృష్ణుడు అర్జునుడికి ఉపదేశించిన సత్యం చదివితే జీవితమే మారిపోతుంది ఇప్పుడు ఆ సత్యం గురించి తెలుసుకుందాం..




నా... భావం పొందటానికి ... నన్ను... ఆశ్రయించి నన్ను గురించిన జ్ఞానాన్ని చింతన చేస్తూ, నా కోసం తపస్సు చేస్తే రాగం, భయం, క్రోధం వంటివి ...నేను... ప్రతికూలంగా ఉండే లక్షణాలు వాటంతట అవే పోతాయి. అప్పుడు ఆ సాధకుడు. లేక భక్తుడు ...నా... తో నిండి... నా యందే నిలిచి ఉంటాడు. కృష్ణుడు చెప్పిన ఈ మాట అర్థం కావాలంటే...నేను... అంటే ఏమిటో తెలియాలి. సంస్కృతంలో ఉన్న ...ఆత్మన్... అనే మాటకి సమానార్థకమైన తెలుగుపదం ... నన్ను... లేదా ...తాను.... ఆత్మన్ అంటే సర్వజీవులలో ప్రాణస్వరూపంగా ఉండే పరమాత్మ అంశ. పరమాత్మ ఒక పెద్ద వెలుగు ముద్ద అయితే, జీవాత్మలు దాని నుండి వెలువడిన చిన్న చిన్న వెలుగు రవ్వలు. ఇవి తిరిగి ఆ పెద్ద వెలుగులో లయం (కలిసి) పోతాయి. .. కాని నశించవు. ఎట్లాగంటే, నీళ్ళలో తేలుతున్న మంచుముక్క నీటి కంటే వేరుగా కనిపిస్తుంది. కానీ... కరిగి పోయాక నీళ్ళలో కలిసిపోతుంది. కరిగి లయం కావాలంటే ... నేను... అంటే ఏమిటో తెలుసుకోవాలి. నిజానికి ప్రతి మనిషికి ఉన్న అసలు పేరు...నేను..... ఎవరు ఏ పేరుతో, ఏ చుట్టరికంతో పిలిచినా ప్రతి వారు తమని తాము ...నేను...అనే చెప్పుకుంటారు. ఎందుకంటే ప్రతిజీవి పరమాత్మ ప్రతిరూపమే కదా! తెలియకుండానే, అప్రయత్నంగా ఆ జ్ఞానం మాటల్లో వ్యక్తమవుతుంటుంది. అంతర్గతంగా నిక్షిప్తమై ఉన్న ఈ జ్ఞానాన్ని గుర్తించటమే చేయవలసిన సాధన. భగవద్గీతలో ఎక్కడెక్కడ ...నేను... అని ఉన్నదో అక్కడక్కడ కృష్ణుడు అనే అర్థం తీసుకోకుండా చదువుతున్న లేదా వింటున్న ప్రతివారు .. తను..అనే అర్థం చేసుకుంటే భగవద్గీత అసలు అర్థం ఆచరణయోగ్యంగా దర్శనమిస్తుంది. లేకపోతే చదవటమే కానీ, జీవితానికి అన్వయం చేసుకుని ప్రయోజనం పొందటం అనేది ఉండదు.

నేను.... అనే భావం పొందటానికి ఆశ్రయించవలసింది ...నేను.... నే. ....నేను...కి సంబంధించిన జ్ఞానాన్ని పొంది. దానిని గురించే తపస్సు చేయాల్సి ఉంది. తపస్సు అంటే తీవ్రమైన తపన. అనుకున్నది పొందే వరకు విహ్వలతతో గిలగిలలాడి పోవటం ప్రయోగశాలల్లో అహోరాత్రులు నిద్రాహారాలు మరచిపోయి పరిశోధనల్లో మునిగి పోయిన శాస్త్రవేత్తల కృషి తపస్సే. ప్రపంచం, పరిసరాలు తెలియకుండా చదరంగం మొదలైన ఆటల్లో మునిగిపోయిన వారిదీ తపస్సే. అదే విధంగా ....నేను...గురించి తెలుసుకుని.. దానిని పొందాలని చేసే సాధనే తపస్సు. నేను గురించిన జ్ఞానమే ...ఆత్మజ్ఞానం... ఈ జ్ఞానసముపార్జన తపస్సులాగా చేస్తుంటే రాగం, భయం, క్రోధం చల్లగా జారుకుంటాయి.రాగం అంటే వ్యక్తులు లేక పదార్థాల ప్రత్యేక స్వభావాలు, పేర్లు. ఆకారాల పట్ల కోరిక గాఢంగా ఉండటం. అకారణంగా విపరీతమైన ఇష్టం. దీనికి రెండో పార్శ్వం... ద్వేషం. ఈ రెండూ కూడా అడుగడుగున అడ్డు తగిలే ప్రతి బంధకాలు . మరొకటి భయం. కావలసినది దొరకదేమో...ఉన్నది పోతుందేమో అన్నభావనే భయానికి కారణం. అంటే.. కోరిక, లోభం అనేవే భయహేతువులు. భయం ఉన్న వారు ఏదీ చేయలేరు. ఈ చేతకానితనం వల్ల కోపం వస్తుంది. ఆ కోపం దీర్ఘకాలికంగా నిలిచి ఉంటే క్రోధంగా పరిణమిస్తుంది. కోపం రావటం మానవ సహజం. వెంటనే మరచి పోవటం ఉత్తముల లక్షణం. దానిని పెంచి పోషించినప్పుడు క్రోధం అవుతుంది. క్రోధం శారీరక, మానసిక ఆరోగ్యాలని హరిస్తుంది. దేని మీద దృష్టి కేంద్రీకరించటం కుదరదు.

రాగం, భయం, క్రోధం ఎట్లా పోతాయి? అందరిలో ఉన్న... నేను... ని ఆశ్రయించటం... నా... లోనూ, ఇతరులోనూ ఉన్న ...నన్ను..(నేనుని) నిరంతరం స్మరిస్తూ ఉండటం వల్ల ...నా... యందు ఉండి, ....నా.... స్థితిలో స్థిరంగా ఉండటం జరుగుతుంది. అంటే స్వంత అభిప్రాయాలని, ఇతరులు గురించి తను ఏర్పరచుకున్న అభిప్రాయాలని అందరిలోనూ అంతర్యామిగా ఉన్న... నేను... కి సమర్పించటమే. అందరిలోను ఆత్మస్వరూపంగా ఉన్నది పరమాత్మయే అనే దృష్టితో చూడటం మొదలు పెట్టినప్పుడు ఎవరిపైనా రాగం లేదా ద్వేషం ఉండదు. భయపడటానికి క్రోధం పెంచుకోవటానికి పరాయి వారెవరు లేరు కదా! ఈ రకమైన భావన కలగటానికి తగిన సమర్థత, తపస్సు వల్ల మాత్రమే కలుగుతుంది. తపస్సు అంటే శరీరానికి, మనస్సుకి, మాటకి క్రమశిక్షణ నివ్వటం. ఈ మూడు విధాలైన తపస్సుల గురించి తరువాత వివరంగా చెప్పటం ఉంది. ఈ మూడు విధాలైన తపస్సుల వల్ల జ్ఞానం కలుగుతుంది. ఇక్కడ... జ్ఞానం.. అంటే బాహ్యమైన ఆకారాలు, పేర్లు మొదలైన వాటి మీద మనసు నిలవక లోపల ఉన్న అస్తిత్వంలో మనసు లీనమై... నేను... గా ఉంటుంది. ఆ స్థితిలో చేసే పనుల వల్ల కర్మ బంధం లేక జీవితం పవిత్రంగా సాగుతుంది. అందరిలో ఉన్న... నేను... ని చూడటమంటే అందరూ ఒకే విధంగా చూడలేరు కదా. ఎవరు ఎట్లా చూస్తే అట్లా వారికి .. నేను... ప్రసన్నమవుతానని కృష్ణుడు. అర్జునుడితో చెప్పాడు. ఎవరిని ఎట్లా భావించినా, వారు అవతలి వారిలో ఉన్న... నన్నే... భావిస్తున్నారు, కనుక నా మార్గంలోనే సాగుతున్నట్టే... నన్ను... ఉపాసించేదారులు ఎన్నో ఉన్నాయి. కొంతమంది తమ పనులు సిద్ధించాలని వేరు వేరు దేవతలని ఉపాసిస్తూ ఉంటారు. వాళ్ళు కూడా ఆయా దేవతల రూపాల్లో... నన్నే... ఉపాసిస్తున్నారు. సృష్టిలో సమస్తమైన జీవుల్లో జీవాత్మ రూపంగా ఉన్న పరమాత్మని గుర్తించమని శిష్యుడైన అర్జునుడికి ఉపదేశించాడు జగద్గురువు. అంటే అణువణువునా సర్వవ్యాపి అయిన విష్ణువుని దర్శించి లయం కావటమని అర్జునుడికి శ్రీకృష్ణుడు ఉపదేశించాడాడని తెలుస్తుంది.



Dr. హరి హర నాద రాజు
శంబాలా 360 సొలుషన్స్
9177 445 591
www.shambala360solutions.com

# దేవాలయాలు సమాచారం ఇవ్వాల్సిందే..

- సమాచార హక్కు చట్టం పరిధిలోనే ఎండోమెంట్
- స్పష్టం చేసిన ఆర్టీఐ కమీషనర్లు అయోధ్య రెడ్డి, శ్రీనివాస్ రావు, భూపాల్

**జయభేరి, యాదగిరిగుట్ట నవంబర్ 12:**



తెలంగాణ రాష్ట్రంలోని దేవాలయాలు సమాచార హక్కు చట్టం కింద దరఖాస్తు చేసుకునే వారికి వారు కోరిన సమాచారం ఇవ్వాల్సిందే. తెలంగాణ రాష్ట్ర దేవాదాయ ధర్మదాయ శాఖ సమాచార హక్కు చట్టం పరిధిలోకి వస్తుందని తెలంగాణ రాష్ట్ర సమాచార హక్కు చట్టం కమీషనర్ బోరెడ్డి అయోధ్య రెడ్డి స్పష్టం చేశారు. బుధవారం స్వయం భూ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన సమాచార హక్కు చట్టం కమీషనర్లు బోరెడ్డి అయోధ్య రెడ్డి, పివీ శ్రీనివాస్ రావు, భూపాల్ కు ఆలయ అర్చకులు వేదమంత్రోచ్చరణలతో ఆశీర్వచనం చేయగా, ఆలయ అధికారులు లడ్డు ప్రసాదం పాటు జ్ఞాపికను అందజేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలపై చేసే వినియోగం, ఖర్చు వివరాలను తెలుసుకునే హక్కు ప్రజలకు ఉందని ఆయన స్పష్టం చేశారు. యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి ఆశీస్సులతో తెలంగాణ రాష్ట్ర ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. తిరుమల,తిరుపతి దేవస్థానం కూడా సమాచార హక్కు చట్టంపై కోర్టును ఆశ్రయించిందని,అయితే మధ్యంతర తీర్పులో టీటీడీ ఆర్టీఐ చట్టం పరిధిలోకి వస్తుందని తెలిపిందన్నారు. వారి వెంట యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత్ రావు, అదనపు కలెక్టర్ వీరారెడ్డి, భువనగిరి ఆర్డిఓ కృష్ణారెడ్డి, యాదగిరిగుట్ట తహసీల్దార్ గణేష్ నాయక్, డిప్యూటీ డిఈవో బాస్కర్ శర్మ, ఏఈవో గజవెల్లి రఘు, సూపరింటెండెంట్ రాజన్ బాబు పాల్గొన్నారు.



## కల్లుగీత కార్మికుడికి గాయాలు

**జయభేరి, యాదగిరిగుట్ట, నవంబర్ 12:**

యాదగిరిగుట్ట మండలంలోని రామాజీపేట గ్రామంలో తాటిచెట్టు పైనుంచి పడి కల్లుగీత కార్మికుడికి గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం రోజువారి వృత్తిలో భాగంగా రామాజీపేట గ్రామానికి చెందిన కల్లుగీత కార్మికుడు ఆరే చిన్న మల్లేష్ ఉదయం తాడు చెట్టు ఎక్కగా ప్రమాదవశాత్తు జారి కిందపడ్డాడు. చిన్న మల్లేష్ కు తీవ్రగాయాలు కాగా భువనగిరి ఏరియా ఆస్పత్రికి తరలించగా వైద్యులు చికిత్స అందిస్తున్నారు. చిన్న మల్లేష్ కు ప్రమాదంపై కల్లుగీత కార్మిక సంఘం యాదగిరిగుట్ట మండల అధ్యక్షుడు కోల వెంకటేష్ గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. చిన్న మల్లేష్ కు రావాల్సిన ఎక్స్ గ్రేషియా వెంటనే మంజూరు చేయాలని కోరారు.

## అభివృద్ధి నేపథ్యంలో ఇప్పటికే రాజన్న గుడిలో దర్శనాలు నిలిపివేత




**జయభేరి, వేములవాడ, నవంబర్ 12 :**

దక్షిణ కాశీగా పేరొందిన వేములవాడ రాజన్న అలయంలో దర్శనాల విషయంలో అధికారులు అనుసరిస్తున్న వైఖరి భక్తులకు ఇబ్బందికరంగా మారుతున్నది. ఆలయ అభివృద్ధి నేపథ్యంలో ఇప్పటికే రాజన్న గుడిలో దర్శనాలు నిలిపివేసిన అధికారులు.. తాజాగా ఆలయంలోకి ప్రవేశించకుండా ప్రధాన ద్వారం వద్ద ఇనుప రేకులు అమర్చారు. కేవలం స్వామి వారి చతుష్కాల పూజలకు అర్చకులను మాత్రమే అనుమతిస్తున్నారు.రాజన్న ఆలయ అభివృద్ధి నేపథ్యంలో భీమేశ్వరాలయంలోనే దర్శనాలతో పాటు కోడె మొక్కులు, ఇతర ఆర్జిత సేవలను నిర్వహిస్తున్నారు. అభివృద్ధి పనుల్లో భాగంగా సుమారు నెల రోజుల నుంచి ఆలయ పరిసరాలలో కూల్చివేతలు కొనసాగుతున్నాయి. దక్షిణ, ఉత్తర భాగాలలో ప్రాకారం, పడమర వైపు ఉన్న నైవేద్య శాల, ఆలయ ఈవో కార్యాలయం ఇప్పటికే తొలగించారు. ఆలయం చుట్టూ పలు ప్రాంతాల్లో భక్తులు లోనికి రాకుండా ఇప్పటికే ఇనుప రేకులు అమర్చారు. తాజాగా, బుధవారం తెల్లవారుజామున ఆలయ ప్రధాన ద్వారాన్ని కూడా ఇనుప రేకులతో మూసివేశారు. దేవాదాయ కమిషనర్, ఆలయ అధికారులు ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా ఇలా ఆలయాన్ని మూసివేయడంపై భక్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.కార్తీక మాసం కావడంతో వేములవాడకు భక్తులు భారీగా తరలివచ్చినప్పటికీ పునర్నిర్మాణం పేరిట ఆలయ ప్రధాన ద్వారం మూసివేయడంతో భక్తులు తీవ్ర నిరాశ చెందుతున్నారు. రాజన్న ఆలయం ముందు ఏర్పాటు చేసిన ఎల్ఈడీ స్క్రీన్లకే మొక్కి వెళ్లిపోతున్నారు. దీంతో రాజన్న ఆలయం భక్తులు లేక వెలవెలబోతున్నది.

## ఘనంగా సత్య సాయి జన్మదిన వేడుక

**జయభేరి, కొండమల్లేపల్లి :**



శ్రీ సత్య సాయి 100వ జన్మదిన వేడుకను కొండమల్లేపల్లి పట్టణంలో ఘనంగా నిర్వహించారు. సత్యసాయి ఆధ్యాత్మిక సేవ ఆశ్రమం ధర్మక్షేత్రంలో శ్రీ సత్య సాయి 100వ జన్మదిన వేడుకను ఆశ్రమ నిర్వాహకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గాయత్రి పరివార్ వారిచే సాయి గాయత్రీ మహా యజ్ఞాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. శ్రీ సత్య సాయి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

ఈ సందర్భంగా సత్యసాయి మహిమలను, గొప్పతనాన్ని, సేవా గుణాన్ని మననం చేసుకుంటూ గొప్పగ పొగడారు. ప్రతి ఒక్కరూ భక్తి భావాన్ని ఏర్పరచుకొని సన్మార్గంలో నడవాలని సూచించారు.ట్రస్టులో వేద పాఠశాలను నిర్వహిస్తూ పేద విద్యార్థులకు వేదాన్ని నేర్పించడం శుభ పరిణామం అన్నారు. అనంతరం వచ్చినటువంటి శ్రీ సత్య సాయి భక్తులకు తీర్థ ప్రసాదాల పంపిణీ, అన్నదాన వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో ట్రస్టు అధ్యక్షులు సముద్రాల జ్ఞానేశ్వర్,సముద్రాల ధనయ్య, వనపర్తి మురళి, రాచమల్ల నరసింహ, బ్రహ్మానంద రెడ్డి, వింజమూరు చంద్రమౌళి, ఏరుకొండ రాము, నూతన గంటి జగన్,అలుగుబెల్లి నాగార్జున రెడ్డి ,శ్రీ లక్ష్మి మహారాజ్ వేద పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## గొర్లివానిపాలెం గ్రామ పంచాయతీలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**జయభేరి, పరవాడ:**



పరవాడ మండలం గొర్లివానిపాలెం గ్రామంలోని బీసీ కాలనీలో సీసీ ఫ్లాట్ ఫారం, సీసీ రోడ్డు మరియు కల్వర్టు నిర్మాణ పనులు రూ.25 లక్షల వ్యయంతో ప్రారంభించబడినవి. ఈ అభివృద్ధి కార్యక్రమాలను గొర్లివానిపాలెం సర్పంచ్ గొర్లి అమ్మలు,వైస్సార్సీపీ యువ నాయకుడు గొర్లి గోపి శంకుస్థాపన చేసి, ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధే తమ లక్ష్యం అని ప్రతి వాడా, ప్రతి వీధీ సుందరంగా శుభ్రంగా ఉండేలా కృషి చేస్తున్నాం అని ప్రజల అవసరాల నిమిత్తం సిసి రోడ్లు డ్రైన్లు కలవర్ట్స్ మంచినీటి కుళాయిలు ప్రజల సహకారంతో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు త్వరలో ప్రారంభం కానున్నాయి అని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గొర్లి రామారావు, ఎక్స్ ఎంపీటీసీ గొర్లె శ్రీనివాస్, వైఎస్ఆర్సిపి మండల ప్రధాన కార్యదర్శి గొర్లి శ్రీనివాస్, వైఎస్ఆర్సిపి గ్రామ కమిటీ అధ్యక్షులు రొ0గలి నాయుడు వార్డు మెంబర్లు పైల అప్పారావు, పోలిరెడ్డి అప్పారావు, గొర్లె శివాజీ, అనకాపల్లి రామస్వామి, అనకాపల్లి అప్పారావు గొర్లి అప్పలనాయుడు, బైలపూడి రాజు, గొర్లెఅప్పారావు, ఎర్ర సన్యాసిరావు, అనకాపల్లి శివ, హరి,లాలం రవి ,అనకాపల్లి గంగాధర్, కొండ్రపు కాసుబాబు, బైలపూడి గంగరాజు, సోమనాయుడు. రాయవరపు సత్తిబాబు, సన్యాసి రావు, డిష్ నాయుడు గ్రామ పెద్దలు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఉదయలక్ష్మి సేవలు స్ఫూర్తిదాయకం

**జయభేరి, చర్ల, నవంబర్ 12 :**




గుంటూరు కు చెందిన నల్లూరి ఉదయలక్ష్మి సేవలు స్ఫూర్తిదాయకమని వనవాసీ కళ్యాణ పరిషత్ ప్రాంత సహ మహిళా ప్రముఖ్ పెద్దాడ ఆశాలత అన్నారు. ఉదయలక్ష్మి భర్త నల్లూరి సుబ్బారావు వర్ధంతి సందర్భంగా వారి కుమారులు బాబ్జి, నాగార్జున లు వనవాసీ కొమరం భీం విద్యార్థి నిలయంకు 50 కేజీల బియ్యం, విద్యార్థులకు ఒక పూట భోజనం ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆశాలత మాట్లాడారు. ఉదయలక్ష్మి కుటుంబం మొదటి నుండి సేవాభావం కలిగి ఉండటం హర్షనీయమని పేర్కొన్నారు.1977 లో దివిసీమ ఉప్పెన సందర్భంగా ప్రాణ, ఆస్తినష్టం సంభవించి సర్వం కోల్పోయిన బాదిత కుటుంబాలను ఆదుకునేందుకు ఆర్ ఎస్ ఎస్ ద్వారా చర్లలో నల్లూరి సుబ్బారావు ఉదయలక్ష్మి దంపతులు నిది సేకరించారని వెల్లడించారు. ఆ నిది సేకరణలో వచ్చిన నగదుతో దివిసీమలోని దీనదయాలపురం గ్రామంలో ఒక ఇంటిని నిర్మించారని తెలిపారు. ఆ ఇంటిపై చర్ల స్వయం సేవకుల సహకారంతో నిర్మాణం చేపట్టినట్లు పేరు రాసి ఉందని వెల్లడించారు. నాటి విదేశాంగ శాఖ మంత్రి అటల్ బిహారీ వాజ్ పేయి ఈ నిర్మాణం ప్రారంబోత్సం చేసారన్నారు. ఉదయలక్ష్మి ఇదే స్ఫూర్తితో సేవా కార్యక్రమాలు నిర్వహించడం అబినందనీయమని అన్నారు.

ప్రతి ఏటా కొమరం భీం విద్యార్థి నిలయంకు వితరణ అందిస్తూ మానవత్వం చాటుకుంటున్నారని అన్నారు. నిలయ కమిటీ సభ్యురాలు పోలిన రమాదేవి తమ పిన్నిగారయిన ఉదయలక్ష్మి ద్వారా వితరణలను అందించడం అబినందనీయని ప్రశంసించారు. విద్యార్దులు ఇటువంటి అందివచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో మెలగి తమనుతాము తీర్చిదిద్దుకోవాలని అన్నారు. పట్టుదలతో చదివి జీవితంలో స్థిరపడటం ద్వారా తల్లిదండ్రులతో పాటు గురువుల కలలను సాకారం చేయాలని హితవుపలికారు. కార్యక్రమంలో వనవాసీ జిల్లా కార్యదర్శి కోరం సూర్యనారాయణ, కొమరం భీం నిలయ కమిటీ కార్యదర్శి జవ్వాది మురళీకృష్ణ, సహ కోశాదికారి వేములపల్లి ప్రవీణ్ బాబు, మహిళా ప్రముఖ్ బందా స్వరూప రాణి, కమిటీ సభ్యురాలు పోలిన రమాదేవి, లవన్ కుమార్ రెడ్డి, నిలయ ప్రముఖ్ గొంది ప్రసన్నకుమారి పాల్గొన్నారు.

## హైదరాబాద్ – శ్రీశైలం ప్రధాన రహదారిపై హిజ్రాలు అరాచకం

- అర్ధనగ్నంగా తయారై.. అటుగా వెళ్లే వాహనదారులను తీవ్ర ఇబ్బందులు

**జయభేరి, హైదరాబాద్ నవంబర్ `12**

హైదరాబాద్ - శ్రీశైలం ప్రధాన రహదారిపై హిజ్రాలు అరాచకం సృష్టిస్తున్నారు. సాయంత్రం 6 అయిందంటే చాలు.. హైవేకు ఇరువైపులా వాలిపోతున్నారు. అర్ధనగ్నంగా తయారై.. అటుగా వెళ్లే వాహనదారులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారు. రోడ్డుకు అడ్డంగా నిల్చుని వాహనాలను ఆపి వసూళ్లకు పాల్పడుతున్నారు. దీంతో కుటుంబాలతో వెళ్లే వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

ప్రతి రోజు సాయంత్రం 6 గంటల నుంచి అర్ధరాత్రి 12 గంటల వరకు ఇదే తంతు కొనసాగుతోందని వాహనదారులు పేర్కొన్నారు. హిజ్రాల ఆగడాలు, అరాచకాలు భరించలేని వాహనదారులు పహాడీషరీఫ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.

దీంతో పోలీసులు శ్రీశైలం ప్రధాన రహదారి వద్దకు చేరుకుని మంగళవారం రాత్రి పలువురు హిజ్రాలను అదుపులోకి తీసుకున్నారు. హైవేలపై అర్ధనగ్నంగా నిల్చుని వాహనదారులకు ఇబ్బందులు కలగజేస్తే కేసులు నమోదు చేసి, చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.




## ఇంటింటా లలితా పారాయణం

**జయభేరి, దేవరకొండ :**

దేవరకొండలో వాసవి మహిళలు ఇంటింటా లలితా పారాయణం, సౌందర్య లహరి వాసవి మాత పారాయణం లో భాగంగా అమ్మవారికి అభిషేకాలు, అర్చనలు, కీర్తనలు వామ్ తెలంగాణ మహిళ విభాగం కోశాధికారి సముద్రాల సింహం రేణుక స్వగృహంలో ఇంటింటా లలితా పారాయణం నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో వామ్ అధ్యక్షురాలు చీదెళ్ళ శ్రీదేవి వామ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గుడ్ టచ్ – బ్యాడ్ టచ్ పై జెడ్పి హైస్కూల్లో అవగాహన




**జయభేరి, పరవాడ:**

మండల కేంద్రంల పరవాడ జెడ్.పి.హై స్కూల్ లో బుధవారం పోలీసులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులకు మత్తు పదార్థాలు మరియు గంజాయి వాడకపు దుష్పరిణామాలు, విద్యార్థుల్లో క్రమశిక్షణ ప్రాముఖ్యత, గుడ్ టచ్ - బ్యాడ్ టచ్, బాలికల భద్రతా చర్యలు వంటి అంశాలపై వివరంగా అవగాహన కల్పించారు.ఇక విద్యార్థులు ఈత కొట్టడం వంటి ప్రమాదకరమైన క్రియాకలాపాలకు లేదా సముద్రం వంటి ప్రమాద ప్రాంతాలకు వెళ్లకుండా, తమ భద్రత పట్ల జాగ్రత్తగా ఉండి క్రమశిక్షణతో మెలగాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సుమారు 150 మంది విద్యార్థులు పాల్గొన్నారు. పరవాడ సిఐ ఆర్. మల్లికార్జునరావు విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ వివిధ సామాజిక సమస్యలపై చైతన్యం కల్పించారు.ఈ కార్యక్రమంలో హెచ్. డేవిడ్ ఆసీర్వాదం, ఇన్‌ఛార్జ్ హెడ్‌మాస్టర్, బోధనా సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



## ఎన్టిపిసి సిఎస్ఆర్ నిధులతో సీసీ రోడ్డు పనులు ప్రారంభం



**జయభేరి, పరవాడ:**

అనకాపల్లి జిల్లా పరవాడ మండలం తిక్కవానిపాలెం పంచాయతీకి మంజూరైన ఎన్టిపిసి సి ఎస్ అర్ నిధులు ఐదు లక్షలతో నిర్మిస్తున్న నూతన సీసీ రోడ్డు పనులను గ్రామ సర్పంచ్ చేపల మసేను గ్రామస్తులతో కలిసి బుధవారం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. గ్రామంలో మౌళిక వసతులను మెరుగు పరచుకునేందుకు, ఎన్టిపిసి, సిఎస్ఆర్, గ్రామానికి సీసీ రోడ్ల నిర్మాణం పనులు కోసం రూ.ఐదు లక్షలు మంజూరు చేశారన్నారు. ఈ సందర్భంగా ఎన్ టిపిసి, సీజీఎంకు గ్రామస్తుల తరపున ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ టిపిసి, సిఎస్ ఆర్ డీజీఎం ప్రకాష్ ఇతర అధికారులు, గ్రామ నాయకులు సూరాడ ఎర్రయ్య, తిక్కాడ అమ్మోరు, సూరాడ చంద్రయ్య, వార్డు మెంబర్లు, నాయకులు, యువకులు, గ్రామస్తులు, పాల్గొన్నారు.

## మహత్ పంచక శాంతి కల్యాణంలో పాల్గొన్న పల్లా



**జయభేరి, పరవాడ:**

గ్రేటర్ విశాఖ 79 వార్డు లంకెలపాలెం జంక్షన్ లోని అభయాంజనేయ స్వామి వారి 12వ వార్షికోత్సవ సందర్భంగా నిర్వహిస్తున్న మహత్ పంచక శాంతి మరియు మహాకుంబాభిషేకం కార్యక్రమంలో గాజువాక ఎమ్మెల్యే , రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఆలయ కమిటీ సభ్యులు పూర్ణకుంభంతో పల్లాకు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయనతో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 79 వ వార్డు కార్పొరేటర్ రౌతు శ్రీనివాసరావు, ప్రసాదుల శ్రీనివాసరావు,ఆలయ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాసరావు,వైస్ చైర్మన్ పచ్చికూరు రమణమూర్తి, ప్రధాన కార్యదర్శి మడక రమేష్ నాయుడు, కర్రి దసేంద్ర, బలిరెడ్డిసత్యారావు తదితరులు పాల్గొన్నారు.

# గువ్వలగుట్ట అడవుల్లో ఉద్రిక్తత..
# ఫారెస్ట్ అధికారులపై గిరిజనుల దాడి

- ఏడుగురు ఫారెస్ట్ సిబ్బందికి గాయాలు దేవరకొండ ఆసుపత్రికి తరలింపు

**జయభేరి, చందంపేట :**



పోడు భూముల సమస్య నల్గొండ జిల్లాలో మరోసారి తీవ్ర ఉద్రిక్తతకు దారి తీసింది. అడవి భూమిని ఆక్రమించుకున్నారనే ఆరోపణల నేపథ్యంలో వాటిని తొలగించడానికి వెళ్లిన ఫారెస్ట్ అధికారుల బృందంపై గిరిజనులు తిరగబడ్డారు. చందంపేట మండలం గువ్వలగుట్ట అటవీ ప్రాంతంలో జరిగిన ఈ ఘర్షణలో ఏడుగురు ఫారెస్ట్ సిబ్బంది తీవ్రంగా గాయపడ్డారు.

భూమి తొలగింపు యత్నం.. గిరిజనుల ప్రతిఘటన

అటవీ భూమిలోకి చొచ్చుకువచ్చి సాగు చేస్తున్నారనే సమాచారంతో ఫారెస్ట్ రేంజ్ అధికారి (FRO) నేతృత్వంలో అధికారుల బృందం గువ్వలగుట్ట అడవుల్లోకి వెళ్లింది. ఫారెస్ట్ అధికారులు భూమిని ఖాళీ చేయమని కోరగా తమకు పోడు హక్కులు ఉన్నాయని ఆ భూమి తమదేనని గిరిజనులు వాదించారు. ఈ క్రమంలో ఇరువర్గాల మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. వాగ్వాదం అదుపు తప్పడంతో గిరిజనులు ఆవేశంతో వచ్చి కర్రలు,రాళ్లతో ఫారెస్ట్ అధికారుల బృందంపై ఒక్కసారిగా దాడి చేశారు. ఏడుగురు సిబ్బందికి గాయాలు ఈ దాడిలో ఏడుగురు ఫారెస్ట్ సిబ్బంది గాయపడ్డారు. వారిని వెంటనే దేవరకొండ ఏరియా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. గాయపడిన ఫారెస్ట్ సిబ్బంది పేర్లు మొహమ్మద్ ఖజా మోహిత్ కృష్ణ విష్ణు సుమన్ కిరణ్ కుమార్ శ్రీనివాస్ కుమార్ చంద్రయ్య పోలీసుల జోక్యం కేసు నమోదు ఘర్షణ సమాచారం అందుకున్న చందంపేట పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. గాయపడిన అధికారుల ఫిర్యాదు మేరకు గిరిజనులపై కేసు నమోదు చేసి దాడికి పాల్పడిన వారిని గుర్తించేందుకు దర్యాప్తు ప్రారంభించారు. నల్గొండ జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతాల్లో పోడు భూముల సమస్య తీవ్రంగా ఉంది. గిరిజనులు తరతరాలుగా సాగు చేసుకుంటున్న భూములకు హక్కు పత్రాలు (ROFR పట్టాలు) అందకపోవడం, అటవీ శాఖ వాటిని ఆక్రమణలు అని వాదించడంతో ఇటువంటి ఉద్రిక్తతలు తరచూ తలెత్తుతున్నాయి.



## ప్రభుత్వ పెన్షనర్స్ భవన నిర్మాణమునకు విరాళము

**జయభేరి, దేవరకొండ :**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల భవన నిర్మాణ నిధికి గంగిడి మాధవరెడ్డి రిటైర్డ్ LFL ప్రధానోపాధ్యాలు రూ. 10,116లు అధ్యక్షులు కార్యదర్శి, కోశాధికారి తాడిశెట్టి నరసింహ, అంకం చంద్రమౌళి, పంగునూరు లింగయ్యలకు అందజేసినారు. ఈ సందర్భంగా దాత మాట్లాడుతూ.. మా పెన్షనర్స్ సంఘం దేవరకొండ కార్యవర్గం పెన్షనర్స్ అందరి సమస్యలు అడిగి తెలుసుకొని పరిష్కారం చేస్తున్నారు, భవన నిర్మాణం కొరకు వారి శ్రమని వెలకట్టలేము అన్నారు. సంఘం అధ్యక్షులు, కార్యదర్శి మాట్లాడుతూ.. మా సభ్యుల ఆర్థిక సహకారంతోనే భవన నిర్మాణం చేపట్టినాము. త్వరలో పూర్తిచేసి వాడుకలోకి తెస్తాము అన్నారు. ఈ కార్యక్రమంలో సహా అధ్యక్షులు గంగిడి దామోదర్ రెడ్డి,సంయుక్త కార్యదర్శి వనం బుచ్చయ్య,జిల్లా కార్యదర్శి కంచర్ల నారాయణ రెడ్డి, కార్యనిర్వాహక కార్యదర్శి మహమ్మద్ యూసఫ్ షరీఫ్, గుమ్మడవల్లి కోటయ్య, తాడూరు సత్యం, అలంపల్లి శ్రీనివాసులు, మౌలానా, బొల్లెద్దు లక్ష్మయ్య, కర్నాటి సత్యనారాయణ, లక్ష్మనాచారి తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత థైరాయిడ్ టెస్ట్ క్యాంపు



**జయభేరి, తుర్కపల్లి, నవంబర్ 12:**

తుర్కపల్లి మండలం ములకలపల్లి గ్రామ పరిధిలోని విశ్వభారత్ గ్లోబల్ స్కూల్లో బుధవారం అగ్రిలాస్ ల్యాబ్ ఆధ్వర్యంలో ఉచిత థైరాయిడ్ టెస్ట్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్స్ దశరథ గౌడ్ మాట్లాడుతూ అగ్రి లాస్ ల్యాబ్ వారు విద్యార్థులకు, విద్యార్థుల తల్లిదండ్రులకు, గ్రామస్తులకు ఉచితంగా 100 మందికి ఉచిత థైరాయిడ్ టెస్టులను నిర్వహించినట్లు తెలిపారు. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు కార్యక్రమాన్ని నిర్వహించినట్టు తెలిపారు. రిపోర్టు 72 లోపు రిజిస్టర్ చేయబడిన ఫోన్ నెంబర్ కు పంపిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ప్రతిమ, ఉపాధ్యాయులు లావణ్య, శైలజ, రాజేశ్వరి, కల్పనా, శిరీష రామలీల, స్వీటీ రెడ్డి ,సబిత, నవనీత ,అగ్రిలాస్ ల్యాబ్ టెక్నీషియన్లు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## గిరిజన సంక్షేమ శాఖలో బదిలీ పద్ధతులు చేపట్టాలి



**జయభేరి, గార్ల, నవంబర్ 12:**

విద్యాశాఖలో మాదిరిగానే గిరిజన సంక్షేమ శాఖలో బదిలీ పద్ధతులు చేపట్టాలని టిపిటిఎఫ్ మండల కార్యదర్శి గుగులోత్ బాలాజీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గిరిజన ప్రాథమిక పాఠశాలలో స్కావెంజర్ పోస్టులను మంజూరు చేయాలని,వసతి గృహాలలో పనిచేస్తున్నడైలీ వేజ్ ఉద్యోగుల దీర్ఘకాలిక సమస్యలు పరిష్కరించాలని బుధవారం మధ్యాహ్న భోజన విరామ సమయంలో టిపిటిఎఫ్ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా బాలాజీ మాట్లాడుతూ,ఉద్యోగులకు గిరిజన సంక్షేమ ప్రాథమిక పాఠశాలలో,ఆశ్రమ పాఠశాలలకు సర్వీస్ రూల్స్ నియమించాలని ఆశ్రమ పాఠశాల వసతి గృహాలకు ప్రత్యేక హాస్టల్ వెల్ఫేర్ అధికారిని నియమించాలని డిమాండ్ చేశారు.గిరిజన సంక్షేమ శాఖ,ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తున్న ద్వితీయ శ్రేణి తెలుగు,హిందీ పండిత్ పోస్టులను అప్గ్రేడ్ చేయాలని, సి ఆర్ టి సమస్యను పరిష్కరించి వారికి ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు.317 జీవో దరఖాస్తులను పూర్తిస్థాయిలో పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జోగయ్య, మేగ్య,రాము,దేవుల, రుక్కి, రాధిక, రాజమణి,అలివేలు తదితరులు పాల్గొన్నారు.

## బాబీ డియోల్ ఇంట్లో ధర్మేంద్రకు చికిత్స

**జయభేరి, ముంబై, నవంబర్ 12 :**

సీనియర్ హీరో ధర్మేంద్ర అభిమానులకు శుభవార్త. కొన్ని గంటల నుంచి ఆయన ఆరోగ్యంపై అందరిలో ఓ ఆందోళన నెలకొన్న సంగతి తెలిసిందే. ఆయన ఆరోగ్యం క్షీణించడంతో మరణించారని పుకార్లు సైతం గట్టిగా షికారు చేశాయి. అయితే, ఆయన నెమ్మదిగా కోలుకుంటున్నారు. ప్రస్తుతం ఆరోగ్యం నిలకడగా ఉంది. ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యారు. ధర్మేంద్రను బుధవారం ఉదయం చిన్న కుమారుడు బాబీ డియోల్ అంబులెన్స్‌లో తన ఇంటికి తీసుకు వెళ్ళాడచాలా రోజుల నుంచి ధర్మేంద్ర గారు మా సంరక్షణలో ఉన్నారు. ఆయన్ను కుటుంబ సభ్యులు ఇంటికి తీసుకు వెళుతున్నారు. ఇప్పుడు ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యారు. ఆయనకు వాళ్ళ ఇంట్లో చికిత్స కొనసాగుతుంది. ధర్మేంద్ర జీ ఉదయం 7:30 గంటల ప్రాంతంలో ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యారు. కుటుంబం ఆయనకు ఇంట్లో చికిత్స అందించాలని నిర్ణయం తీసుకోవడంతో ఆ ప్రకారం చికిత్స అందిస్తాం' క్యాండీ హాస్పిటల్ వైద్యులు ఒకరు తెలిపారు.ధర్మేంద్రను అంబులెన్స్‌లో బాబీ డియోల్ ఇంటికి చేరుకున్న వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. అది చూసిన అభిమానులు ఊపిరి తీసుకుంటున్నారు. ధర్మేంద్ర డిశ్చార్జ్ కావడం పట్ల వారు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.ధర్మేంద్ర మరణించారని మంగళవారం ఉదయం పుకార్లు షికారు చేశాయి. అయితే అందులో నిజం లేదని డియోల్ ఫ్యామిలీ ఖండించింది. ధర్మేంద్ర ఆరోగ్య పరిస్థితి గురించి సన్నీ డియోల్ & బాబీ డియోల్ టీం ఎప్పటికప్పుడు సమాచారాన్ని ఫ్యాన్స్, మీడియాకు వివరించింది. ధర్మేంద్ర మరణించినట్టు వచ్చిన పుకార్లుపై కుమార్తె ఈషా డియోల్, భార్య హేమమాలిని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తప్పుడు వార్తలు ఎలా ప్రసారం చేస్తారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# బహుజనులకు రాజ్యాధికారం బీఎస్పీ తోనే సాధ్యం

**జయభేరి, చర్ల, నవంబర్ 12 :**




చర్ల మండల కేంద్రంలోని బహుజన్ సమాజ్ పార్టీ కార్యాలయంలో బుధవారం మండల కమిటీ సమావేశం పార్టీ మండల అధ్యక్షులు కొండా కౌశిక్ అధ్యక్షతన నిర్వహించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన బహుజన్ సమాజ్ పార్టీ భద్రాచలం నియోజకవర్గ అసెంబ్లీ అధ్యక్షులు కొండా చరణ్ పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర పార్టీ పిలుపులో భాగంగా జన కళ్యాణ్ దివాస్ కార్యక్రమం నూ త్వరిత్తగతిన పూర్తి చెయ్యాలని అయన మండల నాయకులకు తెలియజేశారు. వేలాది సంవత్సరాలుగా బహుజన సమాజం కనీసం మానవ హక్కులు నోచుకోకుండా జంతువుల కంటే హీనంగా బ్రతుకులు వెల్లదీస్తున్న ఆనాటి కాలంలో మహాత్మ జ్యోతిబా పూలే నుండి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వరకు మహనీయులు చేసిన పోరాటాల ఫలితంగా భారత రాజ్యాంగాన్ని సాధించుకోగలిగామని ఆయన అన్నారు. ఎస్సీ ఎస్టీ బీసీలు మరియు మత మైనారిటీలు భారత రాజ్యాంగం వల్ల మాత్రమే లబ్ధి పొందుతున్నారని నేడు అది ప్రమాదంలో పడిందని అన్నారు.

మనం వెంటనే మేల్కొని మన రాజ్యాంగాన్ని పరిరక్షించుకొన్నట్లయితే ఆ రాజ్యాంగం ద్వారా సాధించుకున్న ప్రజాస్వామ్య హక్కుల్ని కోల్పోయి మన సమాజం తిరిగి కట్టు బానిసత్వంలోకి నెట్టివేయబడుతుందని అన్నారు. మన రాజ్యాంగాన్ని పరిరక్షించి ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవడానికి మరియు సామాజిక ప్రజాస్వామ్యాన్ని సాధించడానికి బహుజన సమాజ్ పార్టీ ఒక్కటే ఒంటరి పోరాటం చేస్తూ వస్తుందని అన్నారు. నేడు బహుజనులు అందరూ బిఎస్పీకి సహకరిస్తూ ఈ మహా ఉద్యమంలో భాగస్వాములు కావాల్సిందిగా చారిత్రక అనివర్యత నెలకొని ఉన్నదని తెలిపారు.

బీఎస్పీ జాతీయ అధ్యక్షురాలు బెహన్ కుమారి మాయావతి మాజీ ముఖ్యమంత్రి (యూపీ) ఇచ్చిన (సర్వజన హితాయ సర్వజన సుఖాయ) అనే నినాదంతో ముందుకు సాగుతున్న బహుజన సమాజ్ పార్టీ ఉద్యమంలో మనమందరం భాగస్వాములు కావాలని ఆయన కోరారు. అందులో భాగంగానే దేశ వ్యాప్తంగా మాన్యవర్ కాన్సిరాం గారిచే ప్రారంభించబడిన జన కల్యాణ్ దివాస్ ఆర్థిక సహాయ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర పార్టీ పిలుపులో భాగంగా ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నామని తెలిపారు.

ఈ బ్రహత్తర కార్యక్రమంలో ఎవత్ ప్రజానీకం భాగస్వాములై ఆర్థిక సహాయాన్నీ అందించి బహుజన ఉద్యమాన్ని మరింత బలపర్చాలని కోరనైనది. ఈ కార్యక్రమం లో బహుజన్ సమాజ్ పార్టీ నియోజక వర్గ ఉపాధ్యక్షులు పార్టీ చర్ల మండల ఇంచార్జ్ సామల ప్రవీణ్, పార్టీ మండల ఉపాధ్యక్షులు చెన్నం మోహన్, ప్రధాన కార్యదర్శి కొప్పుల రాంబాబు, కోశాధికారి భాష, కార్యదర్శి పంబి కుమారి, సోషల్ మీడియా ఇంచార్జి చెన్నం పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## రిపబ్లిక్ డే రోజున దాడుల కోసం ప్లాన్

**జయభేరి, న్యూఢిల్లీ, నవంబర్ 12 :**

రాజధాని ఢిల్లీలోని ఎర్రకోట సమీపంలో నవంబర్ 10న సాయంత్రం జరిగిన ఘోర పేలుడు కేసులో దర్యాప్తు అధికారులు కీలక విషయాలు గుర్తించారు. ప్రధాన నిందితులలో ఒకడైన డాక్టర్ ముజమ్మిల్ షకీల్.. గణతంత్ర దినోత్సవం, దీపావళి వంటి జాతీయ కార్యక్రమాల సమయంలో ఉగ్రదాడులు చేయడానికి ప్లాన్ చేసినట్లు పోలీసుల విచారణలో అంగీకరించాడని తెలుస్తోంది.అధికారుల అనధికారిక సమాచారం ప్రకారం, ముజమ్మిల్ విచారణలో తన సహచరుడు ఉమర్‌తో కలిసి ఈ ఏడాది ప్రారంభంలో ఎర్రకోట ప్రాంతంలో రెక్కీ నిర్వహించినట్లు అంగీకరించాడు. జనవరి 26, 2026న గణతంత్ర దినోత్సవం వేడుకల సమయంలో దాడి చేయడానికి ఈ రెక్కీ నిర్వహించినట్లు సమాచారం. ముజమ్మిల్ మొబైల్ ఫోన్ నుండి సేకరించిన లొకేషన్ డేటా, ఎర్రకోట చుట్టుపక్కల ప్రాంతాలకు చాలాసార్లు వెళ్లినట్లు నిర్ధారించింది. ఇండియా టుడే కథనం ప్రకారం, దీపావళి సమయంలో దాడి చేసేందుకు మొదట ప్లాన్ చేసుకున్నా.. చివరి నిమిషంలో తమ ప్రయత్నాన్ని విరమించుకున్నట్లు కూడా అతను వెల్లడించాడు.పుల్వామాకు చెందిన సీనియర్ డాక్టర్ అయిన ముజమ్మిల్, ఫరీదాబాద్‌లోని అల్‌ఫలాహ్ విశ్వవిద్యాలయంలో ఫ్యాకల్టీగా పనిచేశాడు. జైషే మహ్మద్ , అన్సార్ ఘజ్వత్‌ఉల్‌హింద్ వంటి నిషేధిత సంస్థలతో సంబంధాలు ఉన్న "వైట్ కాలర్ టెర్రర్ మాడ్యూల్"తో ముజమ్మిల్‌కు సంబంధాలు ఉన్నాయని అధికారుల నమ్మకం విచారణలో క్రమంగా బలపడుతోంది.ఆత్మాహుతి దాడికి పాల్పడిన డాక్టర్ ఉమర్, నవంబర్ 10న ఎర్రకోట మెట్రో స్టేషన్ సమీపంలోని ట్రాఫిక్ సిగ్నల్ దగ్గర హ్యుందాయ్ i20 కారులో పేల్చివేసుకుని మృతిచెందాడు. ఈ పేలుడులో 12 మంది మరణించగా, 20 మంది వరకు గాయపడ్డారు. దీంతో ఢిల్లీలో ఒక్కసారిగా భయాందోళనలు నెలకొన్నాయి. పేలుడు తరువాత ఢిల్లీ మొత్తం భద్రతను కట్టుదిట్టం చేశారు. పోలీసులు, పారామిలిటరీ బలగాలు గస్తీని పెంచాయి. గాజీపూర్, సింఘు, టిక్రీ, బదర్‌పూర్ సరిహద్దు ప్రాంతాల్లో తనిఖీలు ముమ్మరం చేశారు. మెట్రో స్టేషన్లు, మార్కెట్లు, రైల్వే స్టేషన్లు, బస్ టెర్మినల్స్ లాంటి జనసంచారం అధికంగా ప్రాంతాల్లో ముమ్మరంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు.ఫరీదాబాద్‌లోని అల్ ఫలాహ్ యూనివర్సిటీ ఆసుపత్రిలో పనిచేస్తున్న డాక్టర్ ముజమ్మిల్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు.

పుల్వామాకు చెందిన ఇతడిని విచారించగా కీలక విషయాలు వెలుగుచూశాయి. అధికారులు అతని ఫోన్‌ను స్వాధీనం చేసుకుని డేటాను విశ్లేషించగా, అతడు మహమ్మద్ ఉమర్‌తో కలిసి పలుమార్లు ఎర్రకోట వద్ద రెక్కీ నిర్వహించినట్లు తేలింది. జనవరి 26న ప్రధాని జాతిని ఉద్దేశించి ప్రసంగించే సమయంలో అక్కడ భారీ పేలుళ్లకు ప్లాన్ చేసినట్లు దర్యాప్తు సంస్థలు అనుమానిస్తున్నాయి. కొన్ని రోజులుగా దేశవ్యాప్తంగా ఛేదిస్తున్న ఉగ్రవాద నెట్‌వర్క్‌కు, ఢిల్లీ కారు పేలుడు ఘటనకు సంబంధం ఉన్నట్లు అధికారులు భావిస్తున్నారు. డాక్టర్ ముజమ్మిల్ ఫోన్ నుంచి లభించిన ఆధారాలతో ఈ కేసు దర్యాప్తును మరింత లోతుగా చేపట్టారు. ఈ కుట్రలో ఇంకా ఎవరెవరు ఉన్నారు? వారి ప్రణాళికలు ఏమిటి? అనే కోణంలో విచారణ కొనసాగిస్తున్నారు. చదువుకున్న వైద్యులే ఉగ్రవాదం వైపు మళ్లడంపై భద్రతా ఏజెన్సీలు దృష్టి సారించాయి.కీలకమైన ప్రాంతాలు, రద్దీగా ఉండే ప్రాంతాల్లో డాగ్ స్క్వాడ్‌లు, యూనిట్లు, మెటల్ డిటెక్షన్ బృందాలను మోహరించారు. అనుమానాస్పద కార్యకలాపాలు లేదా వస్తువులేమైనా కనిపిస్తే వెంటనే అత్యవసర హెల్ప్‌లైన్‌లకు సమాచారం అందించాలని అధికారులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# వీధి కుక్కల దాడి జరిగి వారం రోజులైనా!
# చర్యలు మాత్రం శూన్యం

- నాగులపల్లి గ్రామంలో చిన్నారులపై వీధి శునకాల దాడి
- గత వారంలో జరిగిన వీధి శునకాల దాడిలో కోలుకోని స్థితిలో బాలుడు
- ఇద్దరు బాలుర పై కుక్కల దాడి ఒకరికి తీవ్రంగా కన్నుకు గాయం
- గ్రామంలో నుంచి వీధి కుక్కలను తరలించాలన్న బాధితుల తల్లిదండ్రులు
- వీధి కుక్కల ఘటనను గ్రామ పంచాయతీ అదే విధంగా నాయకులు సీరియస్ గా తీసుకోవాలన్న గ్రామ ప్రజలు

**జయభేరి, షాద్ నగర్, నవంబర్ 12 :**





ఇంటిదగ్గర ఆడుకుంటున్న చిన్నారులపై వీధి శునకాలు దాడి చేయడంతో ఇద్దరు చిన్నారులకు తీవ్ర గాయాలు. ఇంటి దగ్గర ఆడుకుంటున్న ఇద్దరు చిన్నారులపై వీధి కుక్కలు దాడి చేయడంతో ఇద్దరికీ తీవ్ర గాయాలయి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.

అందులో ఒక బాలుని కన్నుకు తీవ్ర గాయమైంది ఆ బాలుని ఆసుపత్రికి తరలించగా కనురెప్పపై బలమైన గాయం కావడంతో ఆపరేషన్ చేయాల్సి ఉంటుందని డాక్టర్లు అన్నారు. కంటిపై తీవ్ర గాయాలు కావడంతో బాలుని తల్లిదండ్రులు ఆసుపత్రిలో ప్రస్తుతం చికిత్సను కొనసాగిస్తున్నారు. వీధి కుక్కలు దాడిపై బాధిత తల్లిదండ్రులు మాట్లాడుతూ; గ్రామంలో ఇదివరకే పంట పొలాల దగ్గర పశువులపై వీధి కుక్కలు దాడిలు చేశాయని అన్నారు.

**ఘటన జరిగినప్పడే స్పందిస్తారు తరువాత అన్ని యధావిదమే!**

ఏదైనా ఘటన జరిగినప్పుడు చర్యలు చేపడతామని అధికారులు, నాయకులు అంటారు! కానీ! తరువాత క్రమంలో దాని పూర్తిస్థాయిలో అమలు చేయరని ఆవేదన వ్యక్తం చేశారు. వీధి కుక్కల దాడి దేశవ్యాప్తంగా జరుగుతున్నప్పటికీ ఎవరు దీనిపై చర్యలు చేపట్టడం లేదని నిర్లక్ష్యం వహిస్తే రేపు మరొకరికి జరుగవచ్చని! ఇలాంటి ఘటనలు మళ్లీ జరగకుండా వీధి కుక్కలను గ్రామ పరిసర ప్రాంతాల్లో లేకుండా వేరే చోటుకు తరలించాలని బాధిత తల్లిదండ్రులు అధికారులను నాయకులను కోరారు. ఇది వరకు ఉన్నత న్యాయస్థానం వీధి శునకాలను ప్రజల మధ్య నుండి వేరే ప్రాంతానికి తరలించాలని అన్ని రాష్ట్రాలకు ఆదేశాలు జారీ చేసిన విషయం అందరికీ తెలిసిందే. పశువులు, మనుషులపై దాడులకు కారణమైతున్న శునకాల పై సంబంధిత అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# మాదాసి మాదారి కురువలకు ప్రభుత్వం న్యాయం చేయాలి

- రాష్ట్రవ్యాప్తంగా ఆర్డీవో కార్యాలయాలలో వినతి పత్రాలు అందజేత
- మాదాసి, మాదారి కురువ సంక్షేమ సంఘం అధ్యక్షుడు సింధం వితలయ్య
- కుల పత్రాలు వెంటనే అందించాలని ఆర్డీవోకు వినతి పత్రం అందజేత



**జయభేరి, షాద్ నగర్, నవంబర్ 12 :**

మాదాసి మాదారి కురువలకు ఎస్సీ కుల పత్రాలను వెంటనే జారీ చేయాలని షాద్ నగర్ తాలూకా సంక్షేమ సంఘం నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎస్సీ కుల పత్రాలను వెంటనే జారీ చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మండల ఆర్డీవో కార్యాలయాల్లో వినతి పత్రాలు సమర్పించినట్లు ఆ సంఘం అధ్యక్షులు సింధం విట్టలయ్య మీడియాకు తెలిపారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు సింధం వితలయ్య ఆధ్వర్యంలో సంఘం నాయకులతో కలిసి ఆర్డీవోకు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా మాదాసి మాదారి కురువ సంఘం నాయకులు మాట్లాడుతూ; న్యాయబద్ధమైన తమ హక్కుల కోసం పోరాడుతున్న మా కురువలకు ఎస్సీ సర్టిఫికెట్లు వెంటనే అందించేందుకు ప్రభుత్వం కృషి చేయాలని అన్నారు. తమది ఏ వెనుకబడిన కులాలకు సంబంధంలేని కులమని, ఎస్సీలలో అంతర్లీనమై ఉందని ఇప్పటికే నిర్ణయించారని గుర్తు చేశారు. రాజ్యాంగం గుర్తించిన కులాలలో మాదాసి కురువ, మాదారి కురువ కులాలు ఎస్సీ జాబితాలో ఉన్నాయని గతంలో రెవిన్యూ అధికారులు తప్పుడు పేర్లతో తమను బీసీలలో విలీనం చేసి తీరని అన్యాయం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. తమది సంచార జీవనం, వివిధ ప్రాంతాలలో సంచరిస్తూ కష్టపడి జీవిస్తుంటాం! అందుకే రెవెన్యూ అధికారుల ద్వారా జరిగిన ఈ అన్యాయాన్ని తాము గుర్తించలేకపోయామని వారు పేర్కొన్నారు. ఇప్పటిదాకా కుల పత్రాలు మాత్రం జారీ చేయకపోవడంతో ఎలాంటి ప్రయోజనం లేకుండా పోతుందని అన్నారు. ఇటీవల కురువ కులస్తులకు ధృవపత్రాలు జారీ చేసి న్యాయం చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారని, అధికారులు మాత్రం ఇంకా అందుకు అనుగుణంగా పనిచేయడం లేదని అన్నారు. ప్రభుత్వం వీటన్నిటిని పరిగణలోకి తీసుకొని ఇకనైనా తమ కుల ధ్రువపత్రాలను జారీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు బండ వెంకటేష్, మీడియా కన్వీనర్ బండ కుమార్, కోశాధికారి మోటే శ్రీనివాసులు, మోతుక్కుల గూడెం జట్ట శంకరయ్య, కోయల నర్సింలు, బండల బాలరాజు, సిందాం నర్సింలు, నర్సింలు, మల్లేష్, మహేందర్, రమేష్, పత్తి యాదగిరి ,యాదయ్య ,శ్రీనివాసులు, సత్యం, నర్సింలు, సాంబ రంగన్న, కొయ్యల నరసింహులు, లక్ష్మయ్య, మహేందర్ రమేష్, పి. యాదయ్య, చిలకమర్రి ఈశ్వరయ్య, నర్సింలు, సాంబ, రంగన్న, యాదయ్య, యాదగిరి, శ్రీనివాసులు, నర్సింలు, రమేష్, శివకుమార్, చెన్నయ్య, జయప్రసాద్, సురేష్, కే. నర్సింలు, సత్యం, జయప్రసాద్, సురేష్, కే.నర్సింలు,సత్యం ,శ్రీనివాసులు, లక్ష్మీనారాయణ, పత్తి యాదగిరి, శ్రీనివాసులు, యాదయ్య, రమేష్, ఎత్తిన లక్ష్మయ్య, నర్సింలు, పి. యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

మొదటిపేజీ తరువాయి

## నిర్మలా సీతారామన్ సంతకం..

ఇటీవల ఆమెకు ఓ ఫోన్ కాల్ వచ్చింది. ఆమె ఆధార్ కార్డ్ తో లింక్ అయిన ఓ ఫోన్ నెంబర్ తో దుండగులు ఆర్థిక మోసాలకు పాల్పడ్డారని అవతలి వ్యక్తి బెదిరింపులకు గురిచేశాడు. ఈ విషయంపై సీనియర్ ఆఫీసర్ వీడియో కాల్ లో మాట్లాడతారంటూ ఫోన్ పెట్టేశాడు. కాసేపటి తర్వాత సీనియర్ పోలీస్ ఆఫీసర్ జార్జ్ మాథ్యూ పేరుతో మరో దుండగుడు వాట్సాప్ వీడియో కాల్ చేశాడు. ఆమె ఆధార్ కార్డ్ తో లింక్ అయిన ఫోన్ నెంబర్ తో ఆర్థిక మోసాలు జరిగాయని, ఈ కారణంగా మిమ్మల్ని డిజిటల్ అరెస్ట్ చేశామని చెప్పాడు.ఇందుకు సంబంధించి కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ సంతకంతో జారీ అయిన ఓ నకిలీ అరెస్ట్ వారెంట్ ను వాట్సాప్ చేశాడు. మనీలాండరింగ్ కేసు కావడంతో దర్యాప్తు కోసం బ్యాంకులో ఉన్న నగదు మొత్తం తాము సూచించిన ఖాతాకు బదిలీ చేయాలని, ఆర్బీఐ తనిఖీ తర్వాత ఆ మొత్తం తిరిగి ఆమె ఖాతాలో జమ అవుతుందని నమ్మబలికాడు. నిధులు బదిలీ చేయకుంటే జైలుకు వెళ్లాల్సి వస్తుందని బెదిరించడంతో భయాందోళనకు గురైన బాధితురాలు దుండగుడు చెప్పిన బ్యాంకు ఖాతాలకు రూ.99 లక్షలు బదిలీ చేసింది. ఆ తర్వాత దుండగుడికి ఫోన్ చేసేందుకు ప్రయత్నించగా స్విచ్ఛాఫ్ వచ్చింది. దీంతో మోసపోయానని గ్రహించిన బాధితురాలు వెంటనే పోలీసులను ఆశ్రయించింది. పుణే సైబర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నారు.

## ఇదేనా బంగారు తెలంగాణ?

ఇచ్చే ఎపిడ్యూరల్ మందు కూడా అందుబాటులో లేకపోవడం బాధాకరమని అన్నారు.ఎస్ఎల్బీసీ టన్నెల్ పనులు ఎప్పటికి పూర్తవుతాయో చెప్పాలని ప్రభుత్వాన్ని నిలదీశారు. భూదాన్ భూములను ఎందుకు వెనక్కి తీసుకోలేదని ప్రశ్నించారు. నాగార్జున సాగర్ కుడి కాలువ ఏపీ చేతుల్లో ఉంటే, ఎడమ కాలువను కేంద్రం చేతుల్లో పెట్టారని ఆరోపించారు. రాష్ట్రంలో సామాజిక తెలంగాణ రావాల్సి ఉందని, దానికోసం జాగృతి నిరంతరం పోరాడుతుందని స్పష్టం చేశారు. రైతులు పండించిన పత్తిలో 20 శాతం తేమ ఉన్నప్పటికీ ప్రభుత్వమే కొనుగోలు చేయాలని, నిబంధనలు సడలించి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.అంతకుముందు, కవిత పర్యటనను పురస్కరించుకుని జాగృతి నాయకులు నల్గొండ పట్టణంలో పెద్ద ఎత్తున ఫ్లెక్సీలు, హోర్డింగ్‌లు ఏర్పాటు చేశారు. అయితే, మున్సిపల్ అధికారులు వాటిని రాత్రికి రాత్రే తొలగించడంపై కవిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. నాకు, మంత్రి కోమటిరెడ్డికి ఎలాంటి పంచాయతీ లేదు. అయినా నా ఫ్లెక్సీలు ఎందుకు తొలగించారు?" అని ఆమె మండిపడ్డారు. ఈ ఘటనకు సంబంధించి అరెస్ట్ చేసిన జాగృతి నాయకులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. తాను ప్రజా సమస్యలపై పోరాడేందుకే నల్గొండ వచ్చానని, రాజకీయాలు చేసేటప్పుడు బలమైన అభ్యర్థులనే బరిలో దింపుతామని అన్నారు. "జాగృతి నాయకులతో పెట్టుకున్న వాళ్లు ఎవరూ బాగుపడలేదు" అని కవిత వ్యాఖ్యానించారు.

## నెలలో 13 కోట్లు తగ్గిన ఎకరం

వ్యక్తమవుతున్నాయి. ఒక్క నెలలోనే ఎకరాపై దాదాపు రూ.13 కోట్ల వరకూ ధర తగ్గడం పలువురిని ఆశ్చర్యానికి గురిచేస్తున్నది. టీజీఐఐసీ తాజాగా నిర్వహించిన రాయదుర్గ్ పాన్‌మక్తా భూముల వేలంలో ఎకరాకి రూ.164 కోట్ల ధర పలికింది. అదే ప్రాంతంలో గత నెలలో వేలం నిర్వహించగా ఎకరా భూమి రూ.177 కోట్లకు అమ్ముడుపోవడం విశేషం. ఒకే ప్రాంతంలో నెల రోజుల్లోనే ఇంత వ్యత్యాసం రావడం రియల్ఎస్టేట్ వర్గాలను ఆశ్చర్యానికి గురిచేస్తున్నది.
టీజీఐఐసీ సోమవారం రాయదుర్గ్ పాన్‌మక్తాలో రెండు ప్లాట్లకు వేలం నిర్వహించగా, గజానికి రూ.3,40,000 చొప్పున ధర పలికింది. ఈ రెండు ప్లాట్లు కలుపుకొని 4,700 గజాలు (ఎకరాకు సుమారు 140 గజాలు తక్కువ) కాగా, దీనిపై టీజీఐఐసీకి రూ.160 కోట్ల ఆదాయం సమకూరింది. దీన్నిబట్టి ఎకరా ధర రూ.164 కోట్లుగా చెప్పవచ్చు. నాలెడ్జ్‌సిటీగా పేరుగాంచిన పాన్‌మక్తా ప్రాంతంలో గత అక్టోబర్‌లో టీజీఐఐసీ వేలం నిర్వహించగా, ఎకరా భూమికి రూ.177 కోట్ల ధర పలికింది. దీనిపై టీజీఐఐసీ అధికారులు స్పందిస్తూ.. తాజా వేలంలో ఎకరా భూమి రెండు ప్లాట్లుగా విడివిడిగా ఉండటం వల్లే బిల్డర్ల మధ్య పోటీ తగ్గి ధర తగ్గిందని, అంతేతప్ప నగరంలో భూముల విలువ పడిపోవడంలేదని చెప్తున్నారు. 2017లో ఇదే ప్రాంతంలో వేలం నిర్వహించగా గజం ధర రూ.88,000 మాత్రమే పలికిందని, దాంతో పోల్చుకుంటే ఇప్పుడు పలుకుతున్న ధర ఎంతో అధికమని సమర్థించుకుంటున్నారు. హైదరాబాద్ వెస్ట్‌జోన్ ప్రాంతంలో భూముల ధరలు పెరగడమే తప్ప తగ్గడం అనేది ఉండదు. గత అనుభవాల ద్వారా ఇది స్పష్టమవుతున్నది. పదేండ్ల బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఒక్క హైదరాబాద్‌లోనే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా భూముల ధరలు పెరిగాయి. పదేండ్లపాటు దేశంలో ఎక్కడా లేనివిధంగా మన రాష్ట్రంలో భూముల ధరలు పెరగడం విశేషం.

# మహారాష్ట్రలో కాంగ్రెస్ ఒంటరిపోరు

**జయభేరి, ముంబై, నవంబర్ 12:**



మహారాష్ట్రలో ఇండియా కూటమికి బీటలు వారుతున్నాయి! స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ ఒంటరిగా పోటీ చేయాలని నిర్ణయించుకుంది. ఈ మేరకు పార్టీ అధిష్ఠానం కూడా ఓకే చెప్పిందని ఆ రాష్ట్ర కాంగ్రెస్ నేతలు తెలిపారు. శివసేన (ఉద్ధవ్ వర్గం), ఎంఎన్ఎస్‌ల కలయికపై కాంగ్రెస్ అసంతృప్తితో ఉన్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలోనే ఒంటరిగా పోటీ చేయాలని నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. అయితే కాంగ్రెస్ నిర్ణయంపై ఇండియా కూటమి పార్టీలు విమర్శలు గుప్పిస్తున్నాయి.స్థానిక సంస్థల ఎన్నికలు దగ్గర పడుతున్న సమయంలో మహారాష్ట్రలో ఇండియా కూటమికి బీటలు వారుతున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు కాంగ్రెస్ తమ వ్యూహాలను మార్చుకుంటున్నట్లు సమాచారం. తాజాగా కాంగ్రెస్ నేత విజయ్ వాడెట్టివార్ కీలక వ్యాఖ్యలు చేశారు. త్వరలో జరగబోయే లోకల్ బాడీ ఎన్నికల్లో ఒంటరిగా పోటీచేయాలని భావిస్తున్నట్లు చెప్పారు.
ఈ మేరకు మహారాష్ట్ర కాంగ్రెస్.. అధిష్ఠానానికి సమాచారం కూడా ఇచ్చినట్లు తెలిపారు. దానికి అధిష్ఠానం కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు వెల్లడించారు. ఇక ముంబైతో పాటు 246 మున్సిపల్ కౌన్సిల్స్, 42 నగర పంచాయతీల్లో ఒంటరిగా పోటీ చేస్తామన్నారు., ఉద్ధవ్ ఠాక్రే నేతృత్వంలోని శివసేన, రాజ్ ఠాక్రే నాయకత్వంలోని మహారాష్ట్ర నవ్ నిర్మాణ్ సేన (ఎమ్ఎన్ఎస్) మధ్య ఇటీవల సాన్నిహిత్యం పెరుగుతున్న సంగతి తెలిసిందే. దీనిపై కాంగ్రెస్ పార్టీ అసంతృప్తి వ్యక్తం చేస్తున్నట్లు సమాచారం. ఎంఎన్ఎస్.. ఇండియా కూటమిలో చేరితే.. మైనారిటీ, ఉత్తరాది రాష్ట్రాల ప్రజల ఓట్లు దూరమవుతాయని కాంగ్రెస్ భావిస్తున్నట్లు తెలుస్తోంది. అందుకే ఒంటరిగా పోటీ చేసేందుకు అడుగుల ముందుకు వేస్తున్నట్లు సమాచారం. మహారాష్ట్ర కాంగ్రెస్ తీసుకున్న ఈ నిర్ణయంపై ఇండియా కూటమి పార్టీలు విమర్శలు చేస్తున్నాయి.
శివసేన (ఉద్ధవ్) పార్టీ ప్రతినిధి ఆనంద్ దూబే ఘాటుగా స్పందించారు. హర్యానా, గుజరాత్, రాజస్థాన్ వంటి రాష్ట్రాల్లో కాంగ్రెస్ పేలవమైన ప్రదర్శన చేసిందని గుర్తుచేశారు. ఇతర పార్టీలపై వ్యాఖ్యలు చేసేందుకు కాంగ్రెస్ ఆత్మ పరిశీలన చేసుకోవాలని హితవు పలికారు. శివసేన (ఉద్ధవ్) కూడా ఎవరిపైనా ఆధారపడకుండా సొంతంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసేందుకు సిద్ధంగా ఉందని చెప్పారు. మరోవైపు, ప్రత్యర్థి కూటమిలో కుంపట్లపై.. అధికార బీజేపీ ఘాటు విమర్శలు చేసింది. మహావికాస్ అఘాడీ పూర్తిగా గందరగోళంలో పడిపోయిందని బీజేపీ ఎమ్మెల్యే ప్రవీణ్ దారేకత్ ఎద్దేవా చేశారు. ఉద్ధవ్ లాగే, రాజ్ ఠాక్రే కూడా హిందుత్వ సిద్ధాంతాలకు దూరమవుతున్నారని ఆరోపించారు. కాగా, స్థానిక సంస్థల ఎన్నికల్లో ఒంటరిగా పోటీ చేసేందుకు నిర్ణయించుకున్నా.. అధికార పక్షంపై కలిసికట్టుగా పోరాడాలని కూటమి పార్టీలను కోరుతోంది కాంగ్రెస్. ఈ మేరకు ఎన్డీఏ ప్రభుత్వంపై కాంగ్రెస్ నేత నానా పాటోల్ విమర్శలు గుప్పించారు. ముంబై, నవీ ముంబై, థాణెల్లో అధికార పక్షం భూ కుంభకోణాలకు పాల్పడుతోందని ఆరోపించారు. ఎన్డీఏ స్కామ్‌లను ఎండగట్టేందుకు శరద్ పవార్ కాంగ్రెస్‌లో చేరాలని కోరారు. ఇటీవల శరద్ పవార్, కాంగ్రెస్‌ను బలహీన పరుస్తున్నారని ఆరోపించిన నానా పాటోల్.. తాజాగా ఆయన్ను పార్టీలోకి ఆహ్వానించడం గమనార్హం.

# ఖాతాల్లోకి ఇందిరమ్మ ఇళ్ల డబ్బులు

**జయభేరి, మెదక్, నవంబర్ 12:**



ఇందిరమ్మ ఇళ్ల పథకం లబ్ధిదారులకు ప్రభుత్వం తాజాగా రూ. 202.93 కోట్లు విడుదల చేసింది. రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ ఎండీ వి.పి. గౌతమ్ తెలిపిన వివరాల ప్రకారం.. ఈ వారం 18,247 మంది లబ్ధిదారుల ఖాతాల్లో నగదు జమ అయింది. ఈ పథకంలో భాగంగా ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా 2,33,069 ఇళ్ల నిర్మాణం ప్రారంభమైందని.. మొత్తం రూ. 2,900 కోట్ల చెల్లింపులు జరిగాయని ఆయన పేర్కొన్నారు. తమ ఇళ్ల నిర్మాణం కోసం నిధులు అందిన లబ్ధిదారులు వెంటనే బ్యాంకు ఖాతాలను తనిఖీ చేసుకుని, నిర్మాణ పనులను వేగవంతం చేయాలని అధికారులు సూచించారు.తెలంగాణ ప్రభుత్వం పేదల సొంతింటి కల సాకారం చేసేందుకు ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం లబ్ధిదారులకు మరో శుభవార్త. ప్రభుత్వం తాజాగా ఈ పథకం కింద రూ. 202.93 కోట్లను విడుదల చేసింది. లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో నేరుగా ఈ నిధులను జమ చేయడంతో.. లబ్ధిదారులు తమ ఇళ్ల నిర్మాణ పనులను మరింత వేగవంతం చేయడానికి అవకాశం లభించింది.రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ (ఎండీ) వి.పి. గౌతమ్ ఈ నిధుల విడుదలకు సంబంధించిన పూర్తి వివరాలను తెలియజేశారు. లబ్ధిదారులకు ప్రతి సోమవారం నిధులను ఖాతాల్లో జమ చేసే విధానం కొనసాగుతుండగా.. ఈ వారం ఒక్క రోజే 18,247 మంది లబ్ధిదారులకు నగదు జమ అయినట్లు ఆయన వెల్లడించారు. ప్రభుత్వం నిధుల విడుదలలో ఆలస్యం చేయకుండా, నిర్మాణ పురోగతిని బట్టి ఎప్పటికప్పుడు చెల్లింపులు చేస్తుండటం పట్ల లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.ప్రభుత్వం విడుదల చేసిన గణాంకాల ప్రకారం.. ఇందిరమ్మ పథకంలో భాగంగా ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా ఏకంగా 2,33,069 ఇళ్ల నిర్మాణం వివిధ దశల్లో ప్రారంభమైంది. నిర్మాణ దశలను బట్టి లబ్ధిదారులకు ప్రభుత్వం అందించిన మొత్తం చెల్లింపులు ఇప్పటివరకు రూ. 2,900 కోట్లు దాటాయి. ఈ పథకం ద్వారా గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని పేద, మధ్యతరగతి వర్గాలకు చెందిన ప్రజలకు నాణ్యమైన, సురక్షితమైన సొంతింటిని నిర్మించుకునే అవకాశం లభిస్తోంది.ప్రతి పేద కుటుంబానికి సొంత ఇల్లు ఉండాలనే లక్ష్యంతో ఈ పథకాన్ని రూపొందించారు. కేవలం నిధులు విడుదల చేయడమే కాకుండా, ఇళ్ల నిర్మాణంలో నాణ్యత పాటించేలా ఎప్పటికప్పుడు అధికారులు పర్యవేక్షిస్తున్నారు. జిల్లాల వారీగా నిర్మాణాలు ఏ దశలో ఉన్నాయో సమీక్షించి, ఆయా జిల్లాలకు తగినంత నిధులు విడుదల చేస్తున్నారు.ఇందిరమ్మ పథకం లబ్ధిదారులు తమ బ్యాంకు ఖాతాలను తనిఖీ చేసుకుని, జమ అయిన డబ్బులను ఇళ్ల నిర్మాణానికి సద్వినియోగం చేసుకోవాలని అధికారులు సూచించారు. ప్రభుత్వం పారదర్శకంగా, నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోకి డబ్బులు జమ చేయడం వల్ల, మధ్యవర్తుల జోక్యం లేకుండా అర్హులు మాత్రమే లబ్ధి పొందుతున్నారు. తద్వారా, రానున్న రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో లక్షలాది పేద కుటుంబాల సొంతింటి కల పూర్తిగా నెరవేరే అవకాశం ఉంది.



## డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేసిన మాజీ మేయర్

- 1 కోటి రూపాయల నిధులతో డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేసిన బోడుప్పల్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్

**జయభేరి, మేడిపల్లి :**

మేడ్చల్ నియోజకవర్గం, బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 3వ డివిజన్ లో రాఘవేంద్ర హోటల్ నుండి ఎంఎల్ఆర్ కాలనీ రోడ్ నెం 1 వరకు 1 కోటి రూపాయల నిధులతో డ్రైనేజీ పనుల శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న బోడుప్పల్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్, బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిశోర్ గౌడ్, స్థానిక మాజీ కార్పొరేటర్ కొత్త చందర్ గౌడ్, మాజీ కార్పొరేటర్లు సుమన్ నాయక్, కుంభం కిరణ్ కుమార్ రెడ్డి, కోఆప్షన్ బ్రహ్మన్న గౌడ్, కాంటెస్టెడ్ కార్పొరేటర్లు కొత్త ప్రభాకర్ గౌడ్, కుర్రి శివ శంకర్ గౌడ్, యాదయ్య, అధికారులు ఏ.ఈ రాకేష్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## సకాలంలో నాణ్యతతో పూర్తయ్యేలా అధికారులు కృషి

- హైకోర్ట్ కాలనీలో వరద నీటి కాలువ నిర్మాణానికి సంబంధించిన లెవెల్స్, మార్గ పరిశీలన చేసిన కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి



**జయభేరి, హయత్ నగర్ :**

హయత్ నగర్ డివిజన్ పరిధిలోని హైకోర్ట్ కాలనీలో వరద నీటి పైప్ లైన్ నిర్మాణ పనుల కోసం లెవెల్స్, మార్గాన్ని కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రతి వర్షాకాలంలో కాలనీలో నీటి ముంపు సమస్యలు తలెత్తుతున్న నేపథ్యంలో, వాటికి శాశ్వత పరిష్కారం కోసం వరద నీటి కాలువ నిర్మాణాన్ని ప్రాధాన్యతతో ప్రారంభిస్తున్నామని తెలిపారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, పనులు సకాలంలో నాణ్యతతో పూర్తయ్యేలా అధికారులు కృషి చేయాలని సూచించారు. అలాగే, ఈ ప్రాజెక్టు పూర్తయిన తర్వాత కాలనీలో నీటి నిల్వ సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని కార్పొరేటర్ పేర్కొన్నారు. ఈ పరిశీలనలో EE రమేష్ బాబు, DE దామోదర్, AE హేము నాయక్, వర్క్ ఇన్స్పెక్టర్ సురేష్, కాలనీ అధ్యక్షులు శ్రీనివాస్, సుభద్ర కాలనీ అధ్యక్షులు లక్ష్మణ స్వామి, బీజేపీ డివిజన్ ప్రధాన కార్యదర్శి గోవింద చారి, నాయకులు శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికులు తమ విధులను సక్రమంగా నిర్వహించుకోవాలి

- శానిటేషన్, రాంకీ అధికారులతో సమావేశమైన కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి



**జయభేరి, హయత్‌నగర్ :**

హయత్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి హయత్‌నగర్ వార్డు కార్యాలయంలో శానిటేషన్, రాంకీ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. ఇటీవల కాలంలో శానిటేషన్ విభాగం పట్ల ప్రజల నుంచి వస్తున్న ఫిర్యాదులు అధికమవుతున్నాయని, పారిశుద్ధ్య కార్మికులు తమ విధులను సక్రమంగా నిర్వహించకపోవడం, అలాగే రాంకీ సిబ్బంది డంపింగ్ యార్డుల వద్ద చెత్తను సమయానికి తొలగించకపోవడం వలన డివిజన్‌లోని పలు కాలనీల్లో చెత్తాచెదారం పేరుకుపోయి దుర్వాసన వ్యాపిస్తూ ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. డివిజన్‌లోని ప్రతి వీధి, ప్రతి కాలనీ పరిశుభ్రంగా ఉండేలా ప్రతిరోజూ క్రమం తప్పకుండా చెత్త సేకరణ జరుగుతూ ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, పారిశుద్ధ్య కార్మికుల హాజరును కఠినంగా పర్యవేక్షించి నిర్లక్ష్యంగా వ్యవహరించే సిబ్బందిపై తగిన చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు. అలాగే ప్రజల సహకారంతో పరిశుభ్రమైన హయత్‌నగర్‌గా మారేందుకు ప్రతి ఒక్కరు తమ బాధ్యతను నిర్వర్తించాలని కోరుతూ, పరిశుభ్రతలో ఎటువంటి లోపం రానీయకుండా రాంకీ సిబ్బంది, శానిటేషన్ విభాగం సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఈ సమావేశంలో శానిటేషన్ DE నీలిమ, SS చంద్రశేఖర్, జవాన్ రాంచందర్, సూపర్వైజర్లు మధు, నగేష్, రాజ్ కుమార్, మల్లేష్, శ్రవణ్, రాంకీ సూపర్వైజర్లు రమేష్, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

## దేశ సమగ్రతను దెబ్బ తీసేలా మాట్లాడవద్దు

**జయభేరి, సంగారెడ్డి :**

ఢిల్లీ పేలుళ్ల ఘటనపై మెదక్ ఎంపీ రఘునందన్ రావు మాట్లాడారు. బీహార్ ఎన్నికలకు కొన్ని గంటల ముందు ఢిల్లీలో పేలుడు జరిగింది. ఈ పేలుళ్లకు బీజేపీ పార్టీకి సంబంధం ఉందని కొంతమంది ప్రచారం చేస్తున్నారు. దేశ సమగ్రతను దెబ్బ తీసేలా మాట్లాడటం సరికాదు. ఓ వర్గానికి సంబంధించిన డాక్టర్లు కుట్ర పన్నితే వాళ్ళని అరెస్ట్ చేసినప్పుడు అలజడి సృష్టించాలని అనుకున్నారని అన్నారు.



# డార్క్‌సైడ్ ఆఫ్ గ్రేట్ పీపుల్

‘కాంత’ చాలా అరుదైన చిత్రమని, ఇలాంటి సినిమాలు జీవితంలో ఒక్కసారే వస్తాయని చెప్పారు కథానాయకులు దుల్కర్ సల్మాన్, రానా. వారిద్దరూ ప్రధాన పాత్రల్లో నటిస్తూ, నిర్మించిన సినిమా నేపథ్య పీరియాడిక్ డ్రామా ‘కాంత’. సెల్వమణి సెల్వరాజ్ దర్శకుడు. ఈ నెల 14న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ సందర్భంగా బుధవారం హీరోలు దుల్కర్ సల్మాన్, రానా విలేకరులతో ముచ్చటించారు. రానా మాట్లాడుతూ ‘పూర్తి ఫిక్షనల్ కథ ఇది. 1950 నాటి సంఘటనల నుంచి స్ఫూర్తిపొంది రాశారు. ఇద్దరు వ్యక్తులు వాళ్ల ఆర్టిస్టిక్ బ్రిలియన్స్ కోసం గొడవలు పడిన నేపథ్యం ఆసక్తినిరేకెత్తిస్తుంది. డార్క్‌సైడ్ ఆఫ్ గ్రేట్ పీపుల్‌గా ఈ కథను చెప్పొచ్చు. 1950 కాలంలో సంగీతం, సాహిత్యానికి చాలా ప్రాధాన్యం ఉండేది.


కళలో పరిణితి కనిపించేది. అందుకే ఆ కాలాన్ని ఎంచుకున్నాం. నా దృష్టిలో సినిమా మాత్రమే కాలాన్ని రీక్రియేట్ చేయగలదు. ఈ సినిమా కోసం అప్పటి కాలమాన పరిస్థితుల్ని రీక్రియేట్ చేశాం. ఈ కథ విన్న వెంటనే దుల్కర్ సల్మాన్ పర్‌ఫెక్ట్ ఛాయిస్ అనిపించింది’ అన్నారు. దుల్కర్ సల్మాన్ మాట్లాడుతూ ‘ఈ సినిమా నా జీవితంలో చాలా స్పెషల్. ఈ కథ విన్నప్పుడే రానాతో కలిసి తప్పకుండా ఈ సినిమా చేయాలనుకున్నా. 50ల నాటి కథ కాబట్టి పాటలు, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ సరికొత్త ఫీల్‌ను కలిగిస్తాయి. నేను, రానా...ఇద్దరం సినిమాను అమితంగా ప్రేమిస్తాం. అదే మా ప్రపంచం. అందుకే ఈ కథలో నటించడంతో పాటు నిర్మాణంలో కూడా భాగమయ్యాం. 1950కాలంలో వాడిన సినిమా తాలూకు కొన్ని అరుదైన పరికరాలను ఈ సినిమాలో చూపించాం. పాతాళభైరవికి ఉపయోగించిన కెమెరాను చూపించాం. కాలాన్ని రీక్రియేట్ చేసే ఇలాంటి సినిమాలు అరుదుగా వస్తుంటాయి’ అన్నారు.

# నాలుగోసారి కలవనున్నారా?



మహేశ్‌తో రాజమౌళి చేస్తున్న సినిమా ఇప్పటికే వందరోజుల షూటింగ్ పూర్తి చేసుకున్నది. ఈ నెల 15న ‘గ్లోబ్ ట్రాటర్’ పేరుతో భారీ ఈవెంట్‌ను కూడా నిర్వహించనున్నారు. సినిమా టైటిల్ కూడా అదే అనుకుంటున్నారట. 2027లో సినిమా విడుదల కావొచ్చని ఓ అంచనా. ఇదిలావుంటే.. ఈ సినిమా తర్వాత రాజమౌళి ఏ హీరోతో పనిచేస్తారు? అనేది ఇప్పుడు ఫిల్మ్‌వర్గాల్లో ఆసక్తికరమైన చర్చగా మారింది. నెక్స్ట్ అల్లు అర్జున్‌తో రాజమౌళి సినిమా ఉంటుందని కూడా ఓ టాక్ నడుస్తుంది. అయితే.. తాజా సమాచారం ప్రకారం రాజమౌళి తర్వాత సినిమా ప్రభాస్‌తో ఉంటుందట. దీనికి సంబంధించిన కథ కూడా ఇప్పటికే సిద్ధంగా ఉందని తెలిసింది. ఆర్కా మీడియా అధినేతలకు ‘బాహుబలి’కి ముందే రాజమౌళి రెండు కథలు చెప్పారట. అందులో ఒకటి ‘బాహుబలి’ కాగా, రెండోది బాక్సింగ్ నేపథ్యంతో సాగే కథ. ‘బాహుబలి’ బడ్జెట్ ఎక్కువ అనుకుంటే రెండో కథతో వెళదామన్నారట రాజమౌళి. కానీ అర్కా అధినేతలు ‘బాహుబలి’కే ఓటు వేశారు. ఆ సినిమా విడుదలై ఇండియన్ రికార్డులను బ్రేక్ చేసిన సంగతి తెలిసిందే. ఇప్పుడు ఆ రెండో కథ అలాగే సిద్ధంగా ఉంది. ‘గ్లోబ్ ట్రాటర్’ తర్వాత ఈ సినిమానే పట్టాలెక్కించాలని రాజమౌళి భావిస్తున్నారట. ఇప్పటికే ఆ కథ విన్న ప్రభాస్.. సినిమా చేసేందుకు సుముఖంగా ఉన్నారట. ఈ సినిమాపై క్లారిటీ రావాలంటే ‘గ్లోబ్ ట్రాటర్’ విడుదల కావాలి.

# అందంతో చంపుతున్న కాజల్..



అందాల చిన్నది కాజల్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. తన అందచందాలతో ఈ ముద్దుగుమ్మ తెలుగు ప్రేక్షకుల మనసు దోచి, తన క్యూట్ నెస్‌తో అందరినీ ఆకట్టుకుంది. లక్ష్మీ కళ్యాణం మూవీ ద్వారా తెలుగు చిత్ర పరిశ్రమలోకి ఎంట్రీ ఇచ్చి, ఈ మూవీలో తన నటన, అందంతో మంచి ఫేమ్ సంపాదించుకొని టాలీవుడ్‌లో స్టార్ హీరోయిన్‌గా ఓ వెలుగు వెలిగింది. ముఖ్యంగా మగధీర సినిమాలో మిత్రవిందలా , ఓ యువరాణి పాత్రలో కనిపించి, తన నటనతో ఓవర్ నైట్ స్టార్ ఇమేజ్ అందుకుంది. ఆ రోజు నుంచి ఇప్పటి వరకు టాలీవుడ్ క్రేజీ, స్టార్ హీరోయిన్‌గా తన కంటూ ఓ స్పెషల్ ఇమేజ్ క్రియేట్ చేసుకుంది. టాలీవుడ్ స్టార్ హీరోల అందరిసరసన నటించి మెప్పించిన ఈ ముద్దుగుమ్మ ప్రస్తుతం తెలుగులో అంతగా అవకాశాలు లేకపోవడంతో వచ్చిన ప్రాజెక్స్ట్ చేస్తూ తన ఫ్యామిలీకే సమయం కేటాయిస్తుంది. ఎప్పుడూ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉండే ఈ బ్యూటీ తాజాగా తన భర్తతో వెకేషన్ ఎంజాయ్ చేస్తున్న ఫొటోస్ షేర్ చేసింది. అవి నెటిజన్స్‌ను తెగ ఆకట్టుకుంటున్నాయి. అందులో రెడ్ కలర్ డ్రెస్‌లో ఈ బ్యూటీ చాలా క్యూట్‌గా ఉంది.

# చాలా సింపుల్‌గా.. హెబ్బా...



ముంబైకి చెంది ఈ బ్యూటీ హిట్ల కంటే ప్లాప్స్ ఎక్కువ అందుకుంది. అందం, అభినయం ఉన్నప్పటికీ ఈ అమ్మడుకు అదృష్టం కలిసి రాలేదు, ఓదెల 2 మంచి హిట్ అందుకున్నప్పటికీ ఆశించిన స్థాయిలో అవకాశాలు మాత్రం రావడం లేదనే చెప్పాలి. హెబ్బా పటేల్ అలా ఎలా అనే సినిమాతో టాలీవుడ్‌లోకి అడుగు పెట్టింది. ఈ బ్యూటీ మొదటి సినిమాతోనే తన నటనతో అందరినీ ఆకట్టుకుంది. తన అందంతో ప్రతి ఒక్కరి మనసు దోచేసింది. తర్వాత కుమారి 21 ఎఫ్ సినిమాతో ఎంట్రీ ఇచ్చి కుర్రకారుకు నిద్రలేకుండా చేసింది. అంతే కాకుండా యూత్ కలల రాణిగా మారిపోయింది ఈ బ్యూటీ. అంతలా తన అందంతో మాయచేసింది. ఇక ఈ మూవీ తర్వాత హెబ్బాకు వరసగా ఆఫర్స్ క్యూ కట్టాయి. కానీ వచ్చి సినిమాలు అన్నీ ప్లాప్ అవ్వడంతో అవకాశాలు తగ్గిపోయి, ఈ బ్యూటీ క్రేజ్ కూడా పోయింది. దీంతో ప్రస్తుతం వచ్చిన అవకాశాలను అందిపుచ్చుకుంటూ సినిమాలు చేస్తుంది. ఇక ఎప్పుడూ సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండే ఈ బ్యూటీ తాజాగా సింపుల్ లుక్‌లో దర్శనం ఇచ్చింది.

# సుమ తనయుడి కొత్త సినిమా.. ‘మౌగ్లీ’ టీజర్ విడుదల




టాలీవుడ్ స్టార్ యాంకర్ సుమ కనకాల తనయుడు, యువ నటుడు రోషన్ కనకాల హీరోగా నటిస్తున్న తాజా చిత్రం ‘మౌగ్లీ 2025’. ఈ సినిమాకు నేషనల్ అవార్డ్ విన్నర్ సందీప్ రాజ్ దర్శకత్వం వహిస్తుండగా.. ప్రముఖ నిర్మాణ సంస్థ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై టీజీ విశ్వ ప్రసాద్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం డిసెంబర్ 12న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కాబోతుంది. ఈ సందర్భంగా మూవీ నుంచి టీజర్‌ను విడుదల చేసింది చిత్రయూనిట్. అగ్ర కథానాయకుడు ఎన్టీఆర్ ఈ సినిమా టీజర్‌ను విడుదల చేసి చిత్రబృందానికి శుభాకాంక్షలు తెలిపాడు. ఈ సినిమాలో రోషన్ సరసన సాక్షి సాగర్ మదోల్కర్ నటిస్తున్నారు. వైవా హర్ష ముఖ్య పాత్రలో కనిపించనున్నాడు. కాలా భైరవ సంగీతం అందిస్తున్నాడు.

Printed and Published, Editor & Owned by **MOTHE RAGHU THIRUPATHI REDDY**, Printed at Hamara Warangal Printers and Graphics, # 25-8-182, Babuji Nagar, Kazipet, Warangal, Telangana - 506003. Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500 039. **Cell: 9391 544 889. PRGI No: TGTEL/25/A0314.** email: **jayabherinews@gmail.com, www.jayabheridaily.com**